Prof. Jayashankar Memorial Lecture - 2023



తెలంగాణ సిద్ధాంతకర్త
ప్రొఫెసర్ జయశంకర్ గారి జయంతి సందర్భంగా
డా॥ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో స్మారక ఉపన్యాసం

తేది 11 ఆగష్టు, 2023

డా॥ బండా ప్రకాశ్, ఎం.ఏ, పిహెచ్.డి.
డిప్యూటీ చైర్మన్,
తెలంగాణ రాష్ట్ర శాసనమండలి
రాజ్యసభ మాజీ సభ్యులు, తెలంగాణ రాష్ట్రం

Organised by

Dr.B.R. Ambedkar Open University,

Prof.G.Ram Reddy Marg, Road No. 46,
Jubilee Hills, Hyderabad (TS) 500 033

About Dr. BRAOU

The University, initially known as Andhra Pradesh Open University, was set up on 26th August 1982 through an Act of the A.P.State Legislature (APOU Act 1982). Subsequently the University was renamed as Dr.B.R.Ambedkar Open University on 26th October,1991. The establishment of this University, the first of its kind in India, heralded and era of affirmative action on the part of the Government of Andhra Pradesh to provide opportunities of higher education to all sections of society to meet the changing individual and social needs. The University is providing services to the student community through a wide network of 179 study centres spread across both Telangana & Andhra Pradesh States, including 23 Regional Co-ordination centres and 11centres exclusively meant for women students. Prison inmates under life sentence also enrol themselves as students and pursue education through exclusive study centres at Central Prison - Cherlapally, Warangal, Rajahmundry, Visakhapatnam, Kadapa and Nellore and exclusive Study Centre for Army Personal and their family members, which was located at AOC, Secunderabad. The University offers Certificates, UG, PG Diploma and PG Degree and Research Programmes in including various Professional Programmes.

Prof. Jayashankar Memorial Lecture



తెలంగాణ సిద్ధాంత కర్త
ప్రొఫెసర్ జయశంకర్ గారి జయంతి సందర్భంగా
డా. బి.ఆర్. అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో స్మారక ఉపన్యాసం
(తేది: 11 ఆగస్టు, 2023)

డా॥ బండా ప్రకాశ్, ఎం.ఏ. పిహెచ్.డి
డిప్యూటీ చైర్మన్,
తెలంగాణ రాష్ట్ర శాసనమండలి
రాజ్యసభ మాజీ సభ్యులు, తెలంగాణ రాష్ట్రం.

Organised by

Dr. B.R. Ambedkar Open Univeristy

Prof. G. Ram Reddy Marg, Road No. 46,
Jubilee Hills, Hyderabad (TS) 500033

తెలంగాణ సిద్ధాంత కర్త
ప్రొఫెసర్ జయశంకర్ గారి జయంతి సందర్భంగా
డా. బి.ఆర్. అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో స్మారక
ఉపన్యాసం
(తేది: 11 ఆగస్టు, 2023)

– డా॥ బండా ప్రకాశ్

తెలంగాణ సిద్ధాంతకర్త డా॥ జయశంకర్ గారి జయంతి సందర్భంగా, డా.బి.ఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో నిర్వహించే స్మారక ఉపన్యాస కార్యక్రమానికి నన్ను ముఖ్య అతిధిగా ఆహ్వానించినందుకు సంతోషిస్తున్నాను. ఇది నాకు అభించిన గొప్ప అవకాశం; గౌరవంగాను నేను భావిస్తున్నాను.

డా॥ జయశంకర్ గారు విద్యార్థి దశ నుండి చివరి శ్వాస విడిచేవరకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉద్యమం కోసం అహరహం కృషిచేసారు. ఆయన స్మృత్యర్థం ఈ స్మారకోపన్యాసం ఏర్పాటు చేసిన అంబేడ్కర్ యూనివర్సిటీ నిర్వాహకులకు హృదయపూర్వక అభినందనలు.

ఈ సమావేశంలో వేదిక పైన నాతో పాటు ఆసీనులైన గౌరవనీయులైన పెద్దలు, ఈ సమావేశ మందిరంలో వున్న ఆచార్యులు, మేధావులు, బోధనేతర సిబ్బంది మధ్య నేను ఈ స్మారకోసన్యాసం చేయడం ఒక అపూర్వ అవకాశంగా భావిస్తున్నాను. ఇది నాకు అవ్యక్తానుభూతి.

జయశంకర్ గారితో విద్యార్థి దశ నుంచి వ్యక్తిగతంగా నాకు అనుబంధం ఉంది. వారు వరంగల్లులోని సికెఎం కళాశాల ప్రిన్సిపల్ గా వున్నపుడు నేను ఆ కళాశాల విద్యార్థిని. వారు కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్‌గా సిఫెల్ రిజిస్ట్రార్‌గా ఉన్నపుడు, కాకతీయ యూనివర్సీటీ వైస్ ఛాన్సలర్‌గా పనిచేసిన కాలంలో వారితో ఉన్న అనుబంధం అవిచ్ఛిన్నంగా కొనసాగింది. వారు వైస్‌చాన్స్‌లర్‌గా ఉన్నపుడే నేను కాకతీయ యూనివర్సిటీకి పాలకమండలి

సభ్యులుగా రాష్ట్ర ప్రభుత్వం చేత నియమింపబడి విశ్వవిద్యాలయం అభివృద్ధికి కృషిచేసాను.

డా॥ జయశంకర్ గారు తెలంగాణ రాష్ట్ర సాధనకు జీవితాన్ని అంకితం చేసిన గొప్ప మేధావి. వారు విద్యార్థిగా ఉన్నపుడే 1969లో తొలి దశ తెలంగాణ ఉద్యమం ప్రారంభమైంది. ఆ ఉద్యమంలో జయశంకర్‌గారు భాగస్వాములే. 2001లో ప్రారంభమైన మలి దశ తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ గారు తెలంగాణ ఉద్యమకారుడు, ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ కల్వకుంట్ల చంద్ర్ శేఖర్‌గారితో కలిసి కీలక భూమికను పోషించిన విషయం చరిత్ర మరువదు.

నీళ్లు, నిధులు, నియామకాలు అనే సూత్రీకరణ చేసి తెలంగాణ ఉద్యమ ప్రాశస్త్యాన్ని పెంచారు జయశంకర్ గారు. ఇది తెలంగాణ ప్రజల నోళ్ళలో నినాదమై మారుమ్రోగింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం అనేక ఎత్తుపల్లాలను, కష్టనష్టాలను చవిచూసింది. చివరికి 2014 జూన్ 2న ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడింది. జయశంకర్ గారి రాష్ట్ర సాధన స్వప్నం నిజమైంది. రాష్ట్రం ఏర్పడటం ద్వారా మాత్రమే తెలంగాణలో ఉన్నటువంటి మౌలిక సమస్యలు పరిష్కారం అవుతాయని ఆలోచించిన వ్యక్తి జయశంకర్ గారు. వారి కలలు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వల్ల సఫలీకృతం అయినాయి. వారు చూపిన మార్గంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి వైపుకు దూసుకుపోతుంది.

1996 నుంచి 2001వ సంవత్సరం వరకు రాష్ట్ర సాధన కోసం అనేక సంస్థలు ఏర్పడి మలి దశ తెలంగాణ ఉద్యమానికి భూమికగా నిలిచాయి. ఈ సంస్థలు ఏర్పాటు చేసిన అనేక కార్యక్రమాలకు జయశంకర్‌గారితో పాటు నేను కూడా పాల్గొన్నాను. 2007 నుండి 2012 జూన్ 21 వరకు అంటే వారు కీర్తిశేషులయ్యేంతవరకి మా అనుబంధం నిర్విఘ్నంగా కొనసాగింది. వారితో ఈ సమావేశాల్లో పాల్గొనే అరుదైన అవకాశం లభించినందుకు నేను ఎంతో గర్విస్తున్నాను.ఆ అనుభవాలే నాకు మరింత బలాన్ని ఇచ్చాయనడంలో అతిశయోక్తిలేదు.

జయశంకర్‌గారి మరణాంతరం కొందరి మిత్రులతో కలిసి జయశంకర్ ట్రస్టును ఏర్పాటు చేశాం. ఆజన్మాంతం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావాన్ని స్వప్నించిన ఆ మహానుభావుడి సేవలను భావితరాలకు అందించాలనే ధ్యేయంతో ట్రస్టు తరపున వారి స్మృత్యర్థం ప్రతీ సంవత్సరం ఒక స్మారకోసన్యాసాన్ని కాకతీయ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేయాలని సంకల్పించాం. ఇందుకు కాకతీయలో లబ్ధప్రతిష్టులైన ఆచార్యులతో, జయశంకర్‌గారి అభిమానులతో, విద్యార్థుల సహకారంతో నా సంకల్పం నెరవేరింది. ప్రతీ సంవత్సరం వారి జన్మదినం ఆగస్టు 6న స్మారకోసన్యాసం ఏర్పాటు చేస్తున్నాం. ఈ ఉపన్యాస పరంపర కొనసాగుతూనే వుంది. అట్లాగే సామాజిక శాస్త్రాలలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు జయశంకర్ గారి పేరుతో గోల్డ్‌మెడల్ కూడా అందజేయడం జరుగుతుంది.

వారి మరణాంతంర అనేక యూనివర్సీటీలు, సంస్థలు స్మారక ఉపన్యాసాలు ఏర్పాటు చేసి వారు నమ్మిన, వారు ఆచరించిన విధివిధానాలను విస్తృతంగా ప్రాచుర్యంలోకి తేవడం, ఉపన్యాసం మరియు అనేక సదస్సులు, సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగింది. అంబేద్కర్ యూనివర్సీటీ కూడా కొన్ని సంవత్సరాలుగా స్మారక ఉపన్యాసం ఏర్పాటు చేయడం, ప్రసగించిన వక్తలు, మేధావులు వారి ఆలోచనలకు అనుగుణంగా సామాజిక అంశాల విశ్లేషణకు ప్రాధాన్యత ఇచ్చినట్లు కనబడుతోంది. ఈ నేపధ్యంలో గౌరవనీయులు జయశంకర్ గారి ఆలోచనకు అనుగుణంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్ర స్థితిగతులను మరియు అభివృద్ధిని వివిధ రంగాలలో సాధించిన ప్రగతిని మీ ముందు ఉంచడానికి ప్రయత్నం చేస్తాను.

తెలంగాణ రాష్ట్రం ఆరు దశాబ్దాల అలుపెరుగని పోరాటం తర్వాత 2 జూన్ 2014 నాడు ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడింది. దేశంలో అతి తక్కువ కాలంలో అసాధారణమైన స్థితి గతుల నుండి స్థిరమైన పాలనా వ్యవస్థ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి శ్రీకల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి చురుకైన మరియు నిర్ణయాత్మకమైన అలోచనా ధోరణితో ఎన్నో అద్భుతమైన విజయాలను సాధిస్తూ దేశంలోనే అన్ని రాష్ట్రాలకు ఒక రోల్ మోడల్‌గా నిలిచింది.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఈ ప్రాంత స్థితిగతులు:

1. రాష్ట్రంలోని 10 జిల్లాల్లో 9 జిల్లాలు వెనుకబడిన ప్రాంతాలుగా గుర్తింపు పొందాయి.
2. పన్నెండవ పంచవర్ష ప్రణాళిక సంఘం ద్వారా అప్పటి మన ప్రాంతంలో అత్యంత దుర్భర స్థితిని ఎదుర్కొన్న జిల్లాల్లో ఖమ్మం మరియు మహాబూబ్‌నగర్‌గా నమోదు అయ్యాయి.
3. ఆనాటి ప్రభుత్వాల వైఫల్యం వల్ల రాష్ట్ర జనాభాలో దాదాపు 46% మందికి జీవానోపాధినిచ్చే వ్యవసాయం, అనుబంధ రంగాలు కష్టాల్లో కూరుకుపోయి రైతుల ఆత్మహత్యలకు దారి తీసేది. ఇలా దేశంలో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న రాష్ట్రాల్లో రెండస్థానంలో ఉందని ఆనాటి కేంద్ర హోం మంత్రిత్వశాఖ ద్వారా నివేదికను ఇచ్చింది.
4. తెలంగాణ రాష్ట్రం ఏర్పక ముందు తీవ్ర విద్యుత్తు కొరత ఉండేది. విద్యుత్ అవసరాలకు సరిపడా ఇవ్వడానికి విద్యుత్ కొరత ఉండటం ద్వారా రోజుకి 4 నుండి 8 గంటల వరకు విద్యుత్ కోత ఉండేది. దాని కారణంగా పరిశ్రమలకు పవర్ హాలిడేలు అమలు చేయడం వల్ల ఆనాటి పరిస్థితులలో పారిశ్రామిక రంగం ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నది.
5. స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి(జి.ఎస్.డి.పి.) పరంగా తెలంగాణ పనితీరు రాష్ట్ర ఏర్పాటుకు ముందు సగటు జి.ఎస్.డి.పి. వృద్ధి రేటు 12.1% ఉ ంది. ఇది భారతదేశ సగటు వృద్ధి రేటు కంటే 1.3% పాయింట్లు తక్కువగా ఉండేది.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సాధించిన విజయాలు:

ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వారసత్వంగా పొందిన సవాళ్లపై దృష్టి సారించే బదులు తెలంగాణను తిరిగి ఆవిష్కరించి, పునర్ నిర్మించడం ద్వారా పరిస్థితిని చక్కదిద్ది, రాష్ట్ర భవిష్యత్తుకు దశ,దిశ నిర్దేశము ఇవ్వడంపై దృష్టి సారించడం జరిగింది. నీళ్ళు, నిధులు, నియామకాలు అన్న కీలక అంశాలతో ప్రారంభించిన ఉద్యమం విజయాలతో ఎలా ముందుకు సాగుతుందో ఇందులో ప్రస్తావించడం జరిగింది.

సమాజంలోని అణగారిన వర్గాలను పరిగణలోకి తీసుకొనకుంటే అట్టి అభివృద్ధికి ఎటువంటి అర్థం, హేతుబద్దత వుండదన్న విశ్వాసంతో సామాజిక సంక్షేమ కార్యక్రమాలను బలోపేతం చేయడం ద్వారా అత్యంత అట్టడుగు వర్గాల జీవితాలను మెరుగుపర్చడం కోసం ప్రభుత్వం స్పష్టమైన లక్ష్యాలను నిర్ణయించి, సమాంతరంగా రాష్ట్రంలోని మౌలిక సదుపాయాలతో పాటుగా సమగ్ర ఆర్థిక వ్యవస్థను మెరుగుపరిచే దిశగా ఒక లక్షిత విధానాన్ని కూడా అవలంభించింది.

ప్రస్తుతం భారతదేశంలో నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర దశాబ్దికాలంలోనే అభివృద్ధిలో శిఖరాగ్ర స్థాయిని చేరుకుంది. ఈ స్వల్ప వ్యవధిలో అనేక సవాళ్ళను అధిగమించి దేశంలోనే అతివేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలలో ఒకటిగా నిలిచింది. ఇది యాదృచ్ఛికంగా జరిగింది కాదు, అయితే లక్ష్యం–ఆధారిత విజన్, అంకిత భావంతో నాయకత్వం, అలుపెరగని ప్రయత్నాల ఫలితం. నిబద్ధత గల ప్రభుత్వం వెనుకబడిన ఆర్థిక వ్యవస్థను స్థిరమైన ప్రాతిపదికన ఉన్నత అభివృద్ధికి ఏ విధంగా దోహదపడిందో తెలియజేయడానికి తెలంగాణ విజయగాథ ఒక స్ఫూర్తిదాయకమైన ఉదాహరణగా నిలిచింది. అత్యంత స్వల్పకాలంలో తెలంగాణ సాధించిన అసాధారణ వృద్ధి, అభివృద్ధికి దిగువ పేర్కొన్న వాస్తవాలు రుజువుగా ఇతర రాష్ట్రాలు అనుకరించడానికి ఆదర్శంగా నిలుస్తుంది.

ఆర్థిక వృద్ధి:

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో బలమైన ఆర్థిక వ్యవస్థకు పునాది వేయడమైంది. అప్పటి నుండి సమ్మిళిత, స్థిరమైన వృద్ధి జరిగేలా డిమాండ్ వైపు విధానాలతోపాటు సప్లై వైపు విధానాలను అమలు చేయడం ద్వారా అభివృద్ధికి ఒక సమతుల్యమైన విధానాన్ని ప్రభుత్వం నిర్వహించడమౌతున్నది.

ఒక వైపు టిఎస్–ఐపాస్, టి–ప్రైడ్, టిఎస్–ఐడియా, టిఎస్–గ్లోబల్ లింకర్ మొదలైన కార్యక్రమాల ద్వారా ఉత్పాదకతను, ఫలితాలను మెరుగుపర్చడం ద్వారా అభివృద్ధి గణాంకాలుగా పనిచేశాయి. మరోవైపు విస్తృత సంక్షేమ పథకాలు అమలు చేయడం వల్ల ప్రజల కొనుగోలు శక్తి పెరగడం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల జీవన ప్రమాణాలు మెరుగపడ్డాయి.

తెలంగాణ పనితీరుపరంగా స్థూల రాష్ట్ర దేశీయ (జిఎస్‌డిపి) అత్యంత ముఖ్యమైన ఆర్థిక సూచికల్లో ఒకటి. రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి సాధించిన గణనీయమైన పురోగతిని ఇది ప్రతిబింబిస్తుంది.

2014-2015లో రూ. 5.06 లక్షల కోట్లుగా ఉన్న తెలంగాణ జిఎస్‌డిపి 2022-2023 లో రూ. 13.13 లక్ష కోట్లకు పెరిగింది. ఇది 159.6 శాతం సమగ్ర అభివృద్ధిగా ఉంది.

రాష్ట్రం ఏర్పాటుకు ముందర రెండు సంవత్సరాలలో తెలంగాణ ప్రాంత సగటు జిఎస్‌డిపి వృద్ధి రేటు 12.1 శాతంగా ఉంది. ఇది భాతరదేశ సగటు జిడిపి వృద్ధిరేటు కన్నా 1.3 శాతం పాయింట్లు తక్కువ. రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి తెలంగాణ 12.7 శాతం వృద్ధిని సాధించింది-ఇది భారతదేశ సగటు వృద్ధిరేటైన 10.5 శాతం కన్నా 2.2 శాతం పాయిట్లు ఎక్కువ.

స్థిరంగా దేశ వృద్ధిరేటును అధిగమించడం ద్వారా 2014-15 లో 4.1 శాతంగా ఉన్న జాతీయ జిడిపిలో ఉండగా తరువాత దాని వాటా 2022-23 లో 4.8 శాతానికి పెరిగింది. ఈ కాలం అంతటా జాతీయ జనాభాలో తన వాటా 2.7 శాతంగా స్థిరంగా వున్నప్పటికీ ఇది సాధ్యమైంది.

ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఆర్థికంగా బలహీనమైన రాష్ట్రాన్ని ఆర్థిక సమృద్ధి గల రాష్ట్రంగా రూపాంతరపరచడమే కాకుండా అద్భుతమైన ఈ అభివృద్ధి ఫలాలు రాష్ట్రంలోని ప్రతి గృహానికి చేరేలా చూసింది.

తలసరి ఆదాయం (పిసిఐ) జనాభా జీవన ప్రమాణాలను కొలబద్ధగా వుంది. ఇందులో తెలంగాణ పనితీరు అమోఘంగా ఉంది. 2022-23లో సగటు తెలంగాణ పౌరుడు రూ. 3,12,398/- ఆదాయాన్ని ఆర్జించగా, ఇది సగటు భాతర పౌరుని ఆదాయమైన రూ. 1,72,276/- కన్నా రూ. 1,40,222/- ఎక్కువ. తెలంగాణలోని ప్రతి జిల్లాలో సగటు పౌరుడు 2021-22లో దేశంలోని సగటు పౌరుని కన్నా అధిక ఆదాయాన్ని ఆర్జిస్తున్న విషయం చెప్పుకోదగ్గ వాస్తవం.

తలసరి ఆదాయం (పిసిఐ) కి సంబంధించి 9 సంవత్సరాల కాల పరిధిలో తెలంగాణ రాష్ట్రం 8 రాష్ట్రాలను అధిగమించి రాష్ట్ర ఆవిర్భావ సంవత్సరంలో 10వ స్థానం నుండి 2022-23లో మూడవ స్థానానికి ఎగబాకింది. అయితే,

ప్రాముఖ్యమైన విషయం ఏమిటంటే జాతీయ సగటు కన్నా రాష్ట్ర తలసరి ఆదాయం ఎక్కువ మాత్రమే కాకుండా ఇది జాతీయ సగటు కన్న అత్యధిక రేటున వృద్ధి చెందుతున్నది. రాష్ట్ర ఏర్పాటు కంటే రెండు సంవత్సరాల ముందు తెలంగాణ ప్రాంతపు తలసరి ఆదాయం సగటు వృద్ధి రేటు 10.9 శాతం కాగా, ఇది జాతీయ తలసరి ఆదాయం వృద్ధి రేటు అయిన 11.7 శాతం కంటే 0.7 శాతం తక్కువ. రాష్ట్ర ఏర్పాటు నుండి తెలంగాణ తలసనరి ఆదాయం 12.2 శాతం సగటు రేటున వృద్ధి చెందగా భారతదేశ సగటు తలసరి ఆదాయం వృద్ధి రేటు 9.2 శాతంగా వుంది. తద్వారా ఈ కాల వ్యవధిలో తలసరి ఆదాయం సగటు వృద్ధి రేటులో తెలంగాణ రాష్ట్రం అగ్రగామి రాష్ట్రంగా వుంది.

తెలంగాణలో రాష్ట్రంలో సంపద కొంత మంది చేతిలో లేదన్న విషయం నిజంగా చెప్పుకోదగ్గది. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5 ప్రకారం తమిళనాడు, కేరళతోపాటుగా తెలంగాణ రాష్ట్రం దేశంలోనే సంపదను సమానంగా పంపిణీ చేస్తున్నది. ఈ విషయంగా ఇతర రాష్ట్రాలకంటే ఉన్నతంగా నిలబడింది.

స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి(జి.ఎస్.డి.పి):

రాష్ట్ర దేశీయ ఉత్పత్తి (ఎస్.డి.పి.) అత్యంత ముఖ్యమైన ఆర్థిక సూచిక. ఇది ఒక సంవత్సర కాలంలో రాష్ట్రంలో ఉత్పత్తి చేయబడిన అన్ని రకాల వనరులపై పురోగతిని లెక్కిస్తూ ప్రభుత్వ ఆర్థిక వనరులపై దృష్టి సారించేలా దోహదపడుతుంది.

ఈ స్టేట్ మెంట్ ఆధారంగా ఆర్థిక శాఖ మాక్రో ఎకనామిక్ ఫ్రైమ్‌వర్క్ స్టేట్‌మెంట్ మరియు ఫిస్కల్ పాలసీ స్ట్రాటజీని సిద్ధం చేస్తుంది. ఎఫ్.ఆర్.బి.ఎమ్. చట్టం 2005 కి లోబడి బడ్జెట్ సెషన్స్ నందు శాసనసభల మందు ఉంచడానికి ఎస్.డి.పి అంచనాల ఆధారంగా ఆర్థిక బాధ్యత మరియు బడ్జెట్ నిర్వహణ చేస్తారు. దీని ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదాయ లోటును ప్రగతిశీలంగా లొలగించడం ద్వారా ఆర్థిక స్థిరత్వం, ద్రవ్య లోటు తగ్గింపు, ఆర్థిక స్థిరత్వానికి అనుగుణంగా రుణ నిర్వహణ, ఆర్థిక కార్యకలాపాలు ఎక్కువ పారదర్శకత ఉండే విధంగా చూసుకుంటుంది. రాష్ట్రాలు వారి జి.ఎస్.డి.పి. అంచనాల ఆధారంగా ఆర్థిక మత్రిత్వశాఖ వార్షిక రుణ పరిమితిని తెలియజేస్తుంది.

రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణలో వృద్ధి రేటు స్థిరంగా ఉండటం ద్వారా ప్రతి సంవత్సరం ఆర్థిక వృద్ధి రేటు పెరుగుతూ భారతే దేశ వృద్ధి రేటు కంటే జి.ఎస్.డి.పి. 1% అధిక వృద్ధిరేటును సాధించింది. 2014-15 తర్వాత తెలంగాణ భారతదేశం కంటే 2% అధికం సగటు వృద్ధి రేటును సాధించింది.

2014-2015 నుండి 2022-2023 వరకు భారతదేశ వృద్ధి రేటు 118.2% మాత్రమే పెరిగితే, తెలంగాణలో 155.7% వృద్ధి రేటును సాధించి దేశంలోనే రెండవ స్థానంలో నిలించింది.

ఈవిధంగా వృద్ధి రేటును సాధించడంలో భౌగోళికంగా మన పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ మరియు తమిళనాడు లతో సామాజిక-ఆర్థిక పరిస్థితులో సారుప్యతను పంచుకుంటుంది.

జాతీయ జి.డి.పి. లో రాష్ట్ర వాటా 2014-2015 లో 4.1% నుండి 2022-2023 లో 4.8% కి పెరిగింది. ఇలా రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధివిధానాల ద్వారా రాష్ట్రాన్ని ఆర్థికంగా ముందుకు తీసుకుపోతూ దాని ఫలితాలను ప్రతి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకుంటుంది.

తలసరి ఆదాయం(పర్ క్యాపిట ఇన్‌కమ్):

తలసరి ఆదాయం(పి.సి.ఐ.) పరంగా రాష్ట్రంలోని ప్రజల జీవన ప్రమాణం పై ఆధారపడి ఉంటుంది. రాష్ట్రం ఏర్పడక ముందు సగటు భారతీయ పౌరుడి ఆదాయం లెక్కల కంటే తెలంగాణ పౌరుల ఆదాయం తక్కువ ఉండేది. కాని ఇప్పుడు తెలంగాణ పౌరుల ఆదాయం దేశీయ పౌరుల ఆదాయం లెక్కల కంటే ఎక్కువగా ఉన్నది.

ముఖ్యంగా రాష్ట్ర తలసరి ఆదాయం జాతీయ సగటు కంటే ఎక్కువగా ఉండటమే కాదు, జాతీయ సగటు కంటే అధిక రేటులో పెరుగుతోంది. రాష్ట్రం ఏర్పడక ముందు నుండి పోల్చితే ప్రస్తుతం భారతదేశ పి.సి.ఐ. వృద్ధి రేటు 9.2% ఉండగా, తెలంగాణ సగటు రేటు 12.1% గా ఉండి ముందుకు సాగుతున్నది.

2014-15 నుండి 2022-2023 మధ్య కాలంలో తెలంగాణ పౌరుల సగటు ఆదాయం ఇతర రాష్ట్రాల్లోని పౌరుల కంటే గణనీయంగా పెరిగింది.

దేశంలో తలసరి ఆదాయం గణనీయంగా వున్న 16 రాష్ట్రాలలో మన తెలంగాణ ఆగ్రస్థానంలో నిలిచింది.

తెలంగాణ రాష్ట్రం ఈ 9 సంవత్సరాల కాలంలో 8 రాష్ట్రాల వృద్ధి రేటును అధిగమించి, తలసరిఆదాయం పరంగా అగ్రశ్రేణి నాన్-స్పెషల్ కేటగిరి(ఎన్.ఎస్.సి) రాష్ట్రంగా ఏర్పడి 2022-2023 లో 10వ స్థానానికి చేరుకుంది.

ఆర్థిక వ్యవస్థ చెప్పుకోదగ్గ వృద్ధి ఫలితంగా, రాష్ట్ర వనరుల (రాష్ట్ర స్వంత పన్ను ఆదాయం) లో విపరీతమైన పెరుగుదలకు దారితీసింది. రాష్ట్ర ఆదాయం 2014-15లో రూ.35,735 కోట్ల నుండి 2022-23 లో రూ.1,26,5.3 కోట్లకు పెరిగింది. సరాసరిన, రాష్ట్రంలో ఎస్ఓటిఆర్ 2015-16 నుండి 2022-23 వరకు 17.1 శాతం పెరిగింది. ఇది ప్రత్యేక కేటగిరి కాని రాష్ట్రాలలో అత్యధికం. దీనికి సమాంతరంగా ప్రభుత్వ బడ్జెట్ వ్యయం 2015-15 లోని రూ.62.306 కోట్ల నుండి 2022-23 లో రూ.2,04,085 కోట్లకు పెరిగింది.

రాష్ట్రానికి సంబంధించిన వ్యయం విషయంలో స్వంత ఆదాయం పై ఆధారపడి నిర్వహిస్తున్న రాష్ట్రంలో తెలంగాణ అగ్రభాగన ఉంది. రాష్ట్ర వ్యయంలో 74% స్వంత వనరుల ద్వారా కేంద్ర వనరుల సహాకారం లేకుండా తెలంగాణ సాధించుకోవడమే కాదు జిఎస్డిపి లో 30% శాతానికి లోబడి రుణ సదుపాయాలో ఉన్న రాష్ట్రాలలో తెలంగాణ ఒకటిగా నిలబడింది.

కంట్రోలర్ & ఆడిటర్ జనరల్ ఈ సంవత్సరం నివేదిక ప్రకారం మొదటి త్రైమాసికాని చెందిన వ్యవహారాల్లో తెలంగాణ 50,910 ఆదాయాన్ని సమకూర్చుకోగా వ్యయం 47,290 ఉండటం ఈ రాష్ట్ర ఆర్థిక క్రమశిక్షణకు నిదర్శనం.

వ్యయ కేటాయింపు ప్రతీ చిట్ట చివరి పౌరునికి చేరేలా గరిష్ట గుణకార ప్రభావానికి దారితేసేలా చేయడమయింది. రెండు దశల విధానాన్ని అవలంభించడం ద్వారా అభివృద్ధికి ప్రభుత్వం సమతుల్య విధానాన్ని కొనసాగించింది.

ఉత్పాదకతను మెరుగుపరచడానికి ఇంతకు పూర్వం తీవ్రంగా నిర్లక్ష్యం చేసిన మౌలిక సదుపాయాలలో అధికంగా పెట్టుబడి పెట్టడం ద్వారా వృద్ధిని మెరుగుపరచడమయింది.

అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించిన ఫలితంగా కుటుంబాల కొనుగోలు శక్తి పెరిగింది. తద్వారా సమాజంలోకి అన్ని వర్గాల జీవన ప్రమాణాలు బాగా మెరుగుపడ్డాయి.

వ్యవసాయం, రైతు సంక్షేమం

తెలంగాణ అసాధారణ వృద్ధి రేటును సాధించడానికి 3 కీలక రంగాలలో విశేషమైన పనితీరును సాధించింది. వాటిలో వ్యవసాయం మరియు అనుబంధ రంగాలు, పరిశ్రమలు (మైనింగ్ & క్వారీ) మరియు సేవల రంగం పై దృష్టి సారించి అధిక వృద్ధి రేటును పొందే విధంగా ముందుకు సాగుతున్నది.

తెలంగాణ రైతులకు సాగు అంటే సవాళ్లతో కూడుకున్న పని, వానకాలం ఆ వానదేవుడు కరుణిస్తేనే పంటలు సాగయ్యేవి. తెలంగాణ ఏర్పాటు తర్వాత సీఎం కేసిఆర్ గారు సాగునీటి గోస తీర్చడంపై దృష్టి పెట్టారు. బీడు భూముల్లో పసిడి పంటలు పండాయి. సాగు విస్తీర్ణం అమాంతం రెట్టింపయ్యింది. 2014-15లో యాసంగి, వానాకాలం కలిపి 1.31 కోట్ల ఎకరాలుగా ఉన్న సాగు విస్తీర్ణం, 2022-23లో 2.09 కోట్ల ఎకరాలకు పెరిగింది. అదనంగా ఏటా 15-20 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగవుతున్నాయి. దీని ద్వారా తెలంగాణలో లక్షకోట్ల వ్యవసాయ సంపద పెరిగి దేశంలోనే మొదటి స్థానంలో నిలుస్తున్నది.

గ్రామీణ తెలంగాణకు మూలమైన వ్యవసాయరంగం వ్యవసాయ అనుబంధ రంగాలలో నియుక్తులైన రాష్ట్రంలోని దాదాపు 45.8 శాతం జనాభా, రాష్ట్ర ఏర్పాటు నుండి వారి వృద్ధిరేటులో చెప్పుకోదగ్గ పురోగతిని సాధించారు. 2014-15లో వ్యవసాయ అనుబంధ రంగాలలో ప్రతికూల 0.7 శాతం వృద్ధిరేటుతో ప్రారంభించి 2019-20, 2020-21 మహమ్మారి కాలంలో కూడా ప్రశంసనీయమైన 37.0 శాతం, 11.8 శాతం వృద్ధిరేట్లను సాధించి ఈ రంగాలను విప్లవాత్మకంగా నిర్వహించింది. మహమ్మారి కాలంలో వ్యవసాయ

అనుబంధ రంగాలు సాధించిన బలమైన వృద్ధి 2022-23లో కూడా కొనసాగింది. ఈ రంగం 2022-23లో 15.8 శాతం వృద్ధి చెందింది.

2014-15 నుండి 2022-23 మధ్య కాలంలో తెలంగాణలో ఈ రంగం సరాసరి పెరుగుదల రేటు 12.61 శాతం కాగా దేశంలో మొత్తంలో ఈ రంగం సరాసరి పెరుగుదల రేటు కేవలం 10.1 శాతం మాత్రమే.

తెలంగాణలో వరి ఉత్పత్తి 2015-16 లో ఉన్న 45.71 లక్షల మెట్రిక్ టన్నుల నుండి 2021-22 లో 202 లక్షల మెట్రిక్ టన్నులకు (342 శాతం) పెరిగింది. భారత ఆహార సంస్థ (ఎఫ్‌సిఐ) వరిని సరఫరా చేస్తున్న రెండవ అతి పెద్ద రాష్ట్రంగా రాష్ట్ర అవతరించిది.

తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువ మంది ఆధారపడే రంగం వ్యవసాయం; ఎక్కువ మంది బతికేది దీనిపైనే, అందుకే వ్యవసాయానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యధికంగా ప్రాధాన్యతనిచ్చింది. రైతుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్రం అమలు చేస్తున్నన్ని కార్యక్రమాలు దేశంలో ఏ రాష్ట్రమూ అమలు చేయడం లేదు. వ్యవసాయరంగాభివృద్ధి, రైతు సంక్షేమమే లక్ష్యంగా రైతుబంధు, రైతు భీమా, పంట రుణాలు మాఫీ, ఇన్ పుట్ సబ్సిడీ, ఉచిత విద్యుత్ అందివ్వడం, గోదాముల నిర్మాణం, పంట పొలాలకు సమృద్ధిగా సాగునీరు అందించేందుకు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతోపాటు వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నది. సమైక్య రాష్ట్రంలో దండుగ అన్న వ్యవసాయాన్ని పండుగలా చేసి చూపించింది.

పంట సాగు విస్తీర్ణం-ఉత్పత్తి వివరాలు:

సాగు విస్తీర్ణం

2014లో మొత్తం పంట సాగు విస్తీర్ణం 1,43,49,186 ఎకరాలు ఉండగా రాష్ట్రం సిద్ధించాక 2023లో మొత్తం పంట సాగు విస్తీర్ణం 2,08,72,978 ఎకరాలు గా నమోదు అయ్యింది.

వరిపంట సాగు విస్తీర్ణం

2014 లో వరి పంట సాగు విస్తీర్ణం 49,63,068 ఎకరాలు ఉండగా 2021-2022 వరి పంట సాగు విస్తీర్ణం 97,97,785 ఎకరాలకు పెరిగి

దేశంలోనే మొదటి స్థానంలో ఉండటం మనందరికి గర్వకారణం.

పత్తిపంట సాగు విస్తీర్ణం

2014 లో పత్తి పంట సాగు విస్తీర్ణం 42,32,403 ఎకరాలు ఉండగా 2021-2022 లో 46,68,058 గా పెరిగింది.

కందిపంట సాగు విస్తీర్ణం

2014 లో కంది పంట సాగు విస్తీర్ణం 65,11,63 ఉండగా 2021-22 లో 77,70,98 ఎకరాలు గా పెరిగింది.

పైన తెలిపిన విధంగా రాష్ట్రం సిద్ధించాక పంటసాగు ఘననీయంగా పెరిగి వ్యవసాయం పరంగా అన్ని రకాలుగా ముందంజలో ఉన్నది.

సకాలంలో విత్తనాలు, ఎరువులు సరఫరా:

తెలంగాణ ఏర్పాటుకు ముందున్న ప్రభుత్వాల హయాంలో విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల కోసం రైతులు తమ చెప్పులను లైన్లలో పెట్టి, రోజుల కొద్ది ఎదురు చూసే దుస్థితి ఉండేది.

2013-2014 లో ఎరువుల వినియోగం 27.00 లక్షల మెట్రిక్ టన్నులు ఉండగా 2022-2023 లో ఎరువుల వినియోగం 39.87 లక్షల మెట్రిక్ టన్నులు గా నమోదు అయ్యింది. 2023 వానాకాలంలో 23.09 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను కేటాయించడం జరిగింది.

మౌలిక సదుపాయాల అభివృద్ధి:

పారిశ్రామిక రంగం

తెలంగాణ రాష్ట్రంలో పారిశ్రామిక రంగం 2021-22లో కోవిడ్ మహమ్మారి నుండి బలంగా కోలుకొని 2022-23లో 10 శాతం పెరుగుదలను నమోదు చేసింది.

రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి పారిశ్రామికీకరణ ప్రధాన వ్యూహమని తెలంగాణ ప్రభుత్వం గుర్తించింది. పారిశ్రామిక రంగంలో జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడం, రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలలో కూడా ఉపాధి అవకాశాలను సృష్టించడం కోసం తెలంగాణ ప్రభుత్వం వినూత్న

కార్యక్రమాలలో నూతన పారిశ్రామిక విధానాన్ని రూపొందించింది. "రిసెర్చ్ టు ఇన్నోవేషన్ (పరిశోధన నుండి ఆవిష్కరణ), ఇన్నోవేషన్ టు ఇండస్ట్రీ (ఆవిష్కరణ నుండి పరిశ్రమకు), ఇండస్ట్రీ టు ప్రాస్పరిటీ (పరిశ్రమ నుండి శ్రేయస్సు) అనే లక్ష్యాలతో తెలంగాణలో-**ఇన్నోవేట్, ఇంక్యుబేట్, ఇన్‌కార్పోరేట్** అనే నినాదంతో కొత్త "పారిశ్రామిక విధానం-2015 ను రూపొందించింది. ఈ విధానంతో పారిశ్రామిక అనుమతులు సులభతరమై పరిశ్రమల స్థాపనలో ఉన్న అనవసరమైన అడ్డంకుల తొలిగి రాష్ట్రంలోకి పరిశ్రమలు వెల్లువెత్తుతున్నాయి.

టిఎస్ ఐపాస్:

రాష్ట్రంలో పారిశ్రామిక వృద్ధిని వేగవంతం చేయడానికి, పెట్టుబడులకు తెలంగాణకు గమ్యస్థానంగా మార్చడానికి తెలంగాణ ప్రభుత్వం టిఎస్ ఐపాస్ (తెలంగాణ పరిశ్రమల వ్యవస్థాపకులు అందించిన స్వీయ ధృవీకరణ ఆధారంగా సమయ పరిమితులకు లోబడి ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు అనుమతులు ఇస్తుంది. ఈ చట్టంలో నిర్ణీత గడువులోగా క్లియరెన్స్ ఇవ్వని అధికారులకు జరిమానాలు విధించే నిబంధన ఉంది. ఈ చట్టం దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందడంతో పాటు భారత ప్రభుత్వం "ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" విధానాల కింద ఉత్తమ విధానంగా గుర్తించింది.

పరిశ్రమల కోసం ప్రభుత్వం చేపట్టిన కొన్ని ముఖ్యమైన చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా పరిశ్రమల కోసం టీఎస్ఐఐసి, అధ్వర్యంలో 1,43,000 ఎకరాల ప్రభుత్వ భూమిని అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. 2014-23 మధ్యకాలంలో పరిశ్రమల కోసం టీఎస్ఐఐసీ ద్వారా 28,500 ఎకరాలు కెటాయించింది.

టిఎస్ఐఐసి అధ్వర్యంలో ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో పారిశ్రామిక వాడల ఏర్పాటు చేయడం ద్వారా రూ.2.62 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చి 17,02 లక్షల మందికి జీవనోపాధి లభించింది.

తెలంగాణ ప్రభుత్వం పరిశ్రమల రూపకల్పనలో అవలంభిస్తున్న విధానాలకు గుర్తింపుగా మార్చి 2022లో నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం 2021 ల్యాండ్

లాక్ట్ రాష్ట్రాల ఎక్స్‌పోర్ట్ ప్రిపేర్డ్‌నెస్ ఇండెక్స్‌లో తెలంగాణకు ఐదో స్థానం లభించింది.

దేశంలో వ్యాపారంలో అనుకూల పరిస్థితులు, మౌలిక సదుపాయాలు, రవాణా కనెక్టివిటీ తదితర అంశాల్లో అత్యుత్తమ బిజినెస్ ఇకో సిస్టం ఉన్న రాష్ట్రాల్లో ఏడవ స్థానం లభించింది మరియు బిజినెస్ పర్ఫార్మెన్స్‌లో రాష్ట్రం తొమ్మిదవ స్థానంలో నిలిచింది. ఉత్తమ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ పాలసితో పాటు ఎక్స్‌ఫోర్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ట్రేడ్ సపోర్ట్, ఆర్‌అండ్‌డీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంశాలతో కూడిన ఎక్స్‌పోర్ట్ విధానంలో మన రాష్ట్రానికి 12వ స్థానం లభించింది.

ట్రేడ్ గైడ్‌ను అందుబాటులోకి తెచ్చిన 10 రాష్ట్రాల్లో మన రాష్ట్రం కూడా ఉండగా, ఆన్‌లైన్‌లో వ్యాపార అవకాశాల సమాచారాన్ని ఉంచిన 19 రాష్ట్రాల్లో కూడా మన రాష్ట్రం ఒకటి, అంతే కాకుండా ఇన్నోవేషన్ ఇండెక్స్ పర్ఫార్మెన్స్‌తో పాటు తక్కువ విద్యుత్తు చార్జిలతో బిజినెస్ ఎన్విరాన్‌మెంట్ ఇండికేటర్‌లో తెలంగాణ 100 మార్కులు సాధించి అతి తక్కువ కాలంలోనే దేశం దృష్టిని తెలంగాణ వైపు చూసేలా ఎదిగింది.

ఈ **టిఎస్ఐపాస్** ద్వారా 2014 నుండి 2023 వరకు మొత్తం 23065 యూనిట్లకు అనుమతులు ఇవ్వగా ఇందులో 261732 కోట్ల రూపాయలు పెట్టుబడులు రాగా దీని ద్వారా 1574798 మందికి ఉద్యోగ కల్పన జరిగింది.

టి ఐడియా (తెలంగాణ స్టేట్ ఇండస్ట్రీయల్ డెవలప్‌మెంట్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్ అడ్వాన్స్‌మెంట్):

ఈ పథకం ద్వారా 2014 నుండి 2023 వరకు 25068 ప్రతిపాదనలు మంజూరు చేయగా 3654.57 కోట్ల రూపాయలు మంజూరు చేశారు.

టిప్రైడ్ (తెలంగాణ స్టేట్ ప్రోగ్రాం ఫర్ రాపిడ్, ఇంక్యుబేషన్ ఆఫ్ దళిత్ ఎంట్రప్రెన్యూర్స్):

తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలు, శారీరక వికలాంగులను వ్యవస్థాపకులుగా తీర్చిదిద్దడానికి, వారికి పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు అవసరమైన వ్యవస్థను రూపొందించడానికి టీ ప్రైడ్ కార్యక్రమాన్ని తెచ్చింది.

ఈ కార్యక్రమం ద్వారా 2014 నుండి 2023 వరకు ఎస్సీ పారిశ్రామికవేత్తలకు మొత్తం 28184 యూనిట్లు మంజూరు చేసి1381.8 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమం ద్వారా 2014 నుండి 2023 వరకు ఎస్టీ పారిశ్రామికవేత్తలకు మొత్తం 31057 యూనిట్లు మంజూరు చేసి 1448.33 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది.

బతుకమ్మ చీరల పంపిణీ:

తెలంగాణలో అతిపెద్ద పండుగ బతుకమ్మ రోజున, రంజాన్, క్రిస్టమస్ పండుగల రోజున చీర బహుమతితో తెలంగాణ రాష్ట్రంలోని మహిళలను రాష్ట్ర ప్రభుత్వం సత్కరించాలని నిర్ణయించింది. ఆహార భద్రత రేషన్ కార్డులు కలిగిన 18 ఏళ్లు పైబడిన మహిళలందరికి తెలంగాణ ప్రభుత్వం 2017 సంవత్సరంలో బతుకమ్మ చీరల పంపిణీని ప్రారంభించింది. దీనిద్వార రాష్ట్రంలోని నేత కార్మికులకు ప్రభుత్వం నిరంతర ఉపాధి కల్పించింది. తద్వారా పెరిగిన వేతనాలతో వారి జీవన ప్రమాణాల మెరుగుబడ్డాయి. మే 2023 వరకు ప్రభుత్వం రూ.1726.93 కోట్లతో 6,69,48,753 చీరల పంపిణీ చేసింది.

రాష్ట్ర విలువ జోడింపులో సర్వీసు రంగం 62.9 శాతం వాటాను కలిగివుంది. అందువల్ల ఇది తెలంగాణ ఆర్థిక వ్యవస్థలో అత్యంత ముఖ్యమైన రంగాలలో ఒకటి. తెలంగాణలో సర్వీసు రంగం 2022-23లోని జివిఎలో 20.6 శాతం పెరుగుదలను చవిచూపింది. దేశంలో ఈ రంగం 2014-15 నుండి 2022-23 మధ్య కాలంలో 11.0 శాతం సరాసరి పెరుగుదల వుండగా, తెలంగాణలో ఇదే కాలంలో 13.8 శాతం సరాసరి రేటు పెరుగుదలతో ఆకట్టుకుంది.

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ(ఐటి), ఐటి ఆధారిత సర్వీసుల (ఐటిఇఎస్) రంగం రాష్ట్రానికి ఆదాయ వనరుగా మారింది. తెలంగాణ ఐటి/ఐటిఇఎస్ ఎగుమతులు 2022-23 లో రూ.2,41,275కోట్లకు చేరుకొని, జాతీయ సగటు వృద్ధి అయిన 9.36 శాతం కంటే ఏడాది ఏడాదికి వృద్ధి చెంది 31.44 శాతం ఆశ్చర్యకరమైన వార్షిక వృద్ధిని సాధించింది. రాష్ట్రంలో ఈ కాలంలో కొత్తగా 1,27,594 ఉ

ద్యోగాలు సృష్టించబడ్డాయి. ఈ రంగంలో మొత్తం ఉద్యోగుల సంఖ్య 9,05,715 కు చేరుకుంది. 2022-23లో భారతదేశంలో ఏర్పాటు చేయబడిన ప్రతీ 100 కొత్త ఐటి ఉద్యోగాలలో తెలంగాణ రాష్ట్రంలో 44 ఉద్యోగాలు ఏర్పడ్డాయి.

తెలంగాణ ఐటిలో మేటిగా నిలిచింది. వరల్డ్‌టాప్ 5 టెక్ కంపెనీలు హైదరాబాద్‌లోనే ఉన్నవి. గడిచిన తొమ్మిదెండ్లలో మూడురెట్లు పెరిగి ఐటి ఎగుమతులలోనే మొదటి స్థానంలో నిలుస్తూ పెట్టుబడులను ఆకర్షించే విధంగా ప్రభుత్వ విధానాలను అమలు చేసి ఐటి రంగంలో ముందుకు సాగుతున్నది.

సాగునీటి రంగం:

రాష్ట్ర సాగునీటి రంగానికి నవశకాన్ని రూపొందిస్తూ 9 ఏండ్లలోనే సాగునీటి గోసను తీరుస్తూ చరిత్రను లిఖించింది. ఉమ్మడి రాష్ట్రంలో 38,405.2 కోట్లు కేటాయించగా గడిచిన 9 ఏండ్లలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 1,69 లక్షల కోట్లు కేటాయించి ప్రాజెక్టుల నిర్మాణం, చెరువుల పూడికతీత ఇలా ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకురావడం ద్వారా సగటు భూగర్భ జల మట్టం 4.14 మీటర్లు పెరిగింది.

నీళ్ళు, నిధులు నియమకాలు అన్న నినాదంతో ప్రారంభమైన ఉద్యమం, రాష్ట్రం ఏర్పడిన తరువాత మౌలిక సదుపాయల అభివృద్ధికి చేసి వ్యయంలో చెప్పుకోదగిన ప్రగతి వుంది. 2005-06 మధ్య కాలంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి నిమిత్తం రూ.51,132 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేయగా 2014-15 నుండి 2022-23 కాలంలో ఇది దాదాపు 5 రెట్లు పెరిగి రూ.3,17,613 కోట్లకు చేరింది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలోని బహుళ రంగాలపై విపరీతమైన ప్రభావాన్ని చూపిన క్రింది రంగాల్లో వ్యూహాత్మక పెట్టుబడులను పెట్టడమయింది.

రాష్ట్ర ఏర్పాటుకు ముందు తెలంగాణ నీటిపారుదల రంగం దుర్భర స్థితిలో ఉండేది. 2014లో రాష్ట్రం ఏర్పడిన తర్వాత సాగునీటి రంగానికి ఊతమిచ్చేందుకు ప్రభుత్వం సాహసోపేతమైన చర్యలు చేపట్టింది. నీటి పారుదల రంగంలో వచ్చిన అద్భుతమైన అభివృద్ధితో మన తెలంగాణ కోటి ఎకరాల మాగాణంగా అవతరించింది. తెలంగాణ రాష్ట్రంలో గోదావరి, కృష్ణా ప్రధాన నదులు. రెండు నదులు కలిపి తెలంగాణ రాష్ట్రానికి 1266.94 టిఎంసిల

(గోదావరి నదిలో 967.94 టిఎంసి లు, కృష్ణా నదిలో 299 టిఎంసి లు) నీటి కేటాయింపులతో పాటు అదనంగా 250 టిఎంసిలు కృష్ణా నది నీరు ట్రిబ్యునల్ పరిశీలనల ఉండగా, కృష్ణా, గోదావరి నదులకు సంబంధించిన మరో 500 టిఎంసిల మిగులు జలాలు ఉన్నాయి. రాష్ట్ర ఏర్పాటుకు ముందు ఈ కేటాయింపులు సక్రమంగా వినియోగించకపోవడంతో తెలంగాణ ప్రాంత రైతులు తీరని కష్టాలు పడ్డారు. 2014లో రాష్ట్రం ఏర్పడిన తర్వాత, రాష్ట్రానికి కేటాయించిన వాటాను వినియోగించుకొని 125 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేలా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిచ్చింది. తెలంగాణలో నీటి పారుదల రంగం అభివృద్ధితో ఆయకట్టు 119 శాతం పెరిగింది.

శాఖాపరంగా సాధించిన ఘనతలు-నాడు నేడు:

భారీ, మధ్యతరహా ప్రాజెక్టుల పై చేసిన వ్యయం 2014కు ముందు రూ. 38,405.12 కోట్లు ఉండగా రాష్ట్రం ఏర్పడిన తర్వాత రూ. 1,55,210.86 కోట్లకు చేరుకున్నది.

పెరిగిన నీటిపారుదల విస్తీర్ణం 2014కు ముందు రూ. 5.71 లక్షల ఎకరాలు (2004-2014) ఉండగా రాష్ట్రం ఏర్పడిన తర్వాత 17.23 లక్షల ఎకరాలకు చేరుకున్నది.

ప్రాజెక్టుల నిర్మాణం 2014కు ముందు చిన్న తరహా ఎత్తిపోతల పథకాలను అవసరాలను తీర్చే స్థితిలో లేవు. భారీ ఎత్తిపోతల పథకాలను ప్రారంభించినా అసంపూర్ణంగా ఉండిపోయాయి. రాష్ట్రం ఏర్పడిన తర్వాత భారీ ప్రాజెక్టులైన కాళేశ్వరం ప్రాజెక్టు (18.25 లక్షల ఎకరాలు కొత్తవి మరియు 18.82 లక్షల ఎకరాలు స్థిరీకరణ), జె.జె.చొక్కారావు దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ (5.58 లక్షల ఎకరాలు), రాజోలిబండ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం (2.03 లక్షల ఎకరాలు), మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ (4.24 లక్షల ఎకరాలు), జవహార్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం(2 లక్షల ఎకరాలు), పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం (12.30 లక్షల ఎకరాలు), శ్రీరాంసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం (3.28 లక్షల ఎకరాలు కొత్తవి మరియు 3.45 లక్షల ఎకరాలు స్థిరీకరణ,

1.16 లక్షల ఎకరాలు ఎల్లందులో అదనపు ఆయకట్టు), దిండి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ (3.61 లక్షల ఎకరాలు) పనులు పురోగతిలో ఉన్నాయి.

భారీ జలాశయాల పునరుద్ధరణ శాఖలో భాగంగా 2014కు ముందు మరమ్మతులు చేపట్టారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత 21,633 జలాశయాలను 15.05 లక్షల ఎకరాలకు ఆయకట్టుకు నీరందించేలా రూ.5,464 కోట్ల ఖర్చుతో స్థిరీకరస్తున్నారు. 9.61 టిఎంసిల నీటి నిల్వ సామర్థ్యం పునరుద్ధరించారు.

NRE తో 2014 ముందు అనుసంధానం కాలేదు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత గ్రామీణ పేద ప్రజలకు నీటి సరఫరాను క్రమం తప్పకుండా చేయడానికి అటవీ అనుమతులు, కాలువల మరమ్మతుల ను ప్రతి సంవత్సరం చేపడుతున్నారు. 2022-2023లో రూ.316.67 కోట్ల విలువైన 1.86 కోట్ల పని దినాలు సృష్టించడం జరిగింది. గత మూడు సంవత్సరాల్లో 4.83 కోట్ల పనిదినాలు సృష్టించడం జరిగింది.

చెక్ డ్యాంల నిర్మాణం ఉమ్మడి రాష్ట్రంలో చాలా స్వల్పం గా ఉండేది. స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత 1200 చెక్‌డ్యామ్‌ల నిర్మాణం రూ.3850.00 కోట్ల ఖర్చుతో ఆమోదించగా, ఫేజ్-I లో 638 చెక్‌డ్యామ్‌లు,ఫేజ్-II కింద 6 చెక్‌డ్యామ్‌లు నిర్మాణం చేపట్టగా, మిగిలిన 556 చెక్‌డ్యామ్‌లు తదుపరి సీజన్‌లో చేపట్టబడతాయి.

నీటిపారుదల సామర్థ్యం 2014 ముందు భరోసాలేని నీటి పారుదల విధానా కారణంగా 20.00 లక్షల ఎకరాల్లో మాత్రమే నీటి పారుదల జరిగింది. కానీ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వివిధ ప్రాజెక్టులు, లిఫ్టులు, భారీ జలాశయాల పునరుద్ధరణ, చెక్ డ్యామ్‌ల నిర్మాణం కారణంగా నీటీపారుదల సామర్థ్యం 103 లక్షల ఎకరాలకు పెరిగింది. మన రాష్ట్రం వరి ఉత్పత్తి చేసి అతిపెద్ద రాష్ట్రాల్లో ఒకటిగా నిలిచింది. ఎఫ్.సి.ఐ. వరి ధాన్య సేకరణలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలించింది.

భూగర్భ నీటి లభ్యతలో మెరుగుదల రాష్ట్రం ఏర్పడక ముందు ప్రత్యేక శ్రద్ధ కనబరుచలేదు, రాష్ట్రం సిద్ధించాక ఎన్నో ప్రాజెక్టులు, చెక్ డ్యాంలు, మిషన్ కాకతీయ పథకం కింద భారీ జలాశయాల పునరుద్ధరణ ద్వారా గత 6

సంవత్సరాల్లో భూగర్భ నీటి వనరులు 4.14 మీటర్లు పైకి ఉబికి వచ్చాయి.

2014 ముందు మత్స్య పెంపకం, పర్యాటకం పై ప్రత్యేక శ్రద్ధ కనబరచలేదు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత భారీ రిజర్వాయర్లు, మినీ ట్యాంక్ బండ్ల నిర్మాణంతో పర్యాటక రంగం పురోగతి సాధించింది.

మిషన్ భగీరథ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పథకం ప్రారంభించి రాష్ట్రంలోని ప్రతీ ఇంటికి పైపు లైన్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నారు.

2014 తర్వాత ఆధునిక సాంకేతిక వినియోగం క్యాచ్‌మెంట్ ఏరియా, కమాండ్ ఏరియా, రిజర్వాయర్ల స్థితి, ప్రాజెక్టుల వారీగా సమాచారం, జలాశయాల సమాచారం, వరద ముంపు మ్యాప్‌ల కు సంబంధించి ఆధునిక సాంకేతికత వినియోగించడం జరుగుతున్నది.

2022–2023 సంవత్సరానికి భారీ, మధ్యతరహా ఇరిగేషన్ ప్రాజెక్టుల కోసం కేటాయించిన బడెట్ రూ. 9381.34 కోట్లు.

2016–2017లో 1.99 లక్షల టన్నులుగా ఉన్న చేపల ఉత్పత్తి, 2020–2021లో 3.3 లక్షల టన్నులకు పెరగడంతో పరోక్షంగా నీటిపారుదల శాఖ కూడా ఆక్వాకల్చర్‌లో కీలక పాత్ర పోషించింది.

బడ్జెట్ కేటాయింపులు, భవిష్యత్తు ప్రణాళికలు, లక్ష్యాలు:

1. ఇప్పటివరకు 74.32 లక్షల ఎకరాల మొత్తం సాగునీటి సౌకర్యాలను కల్పించడం జరిగింది. 51.03 లక్షల ఎకరాలకు రానున్న 3 సంవత్సరాలలో సాగునీటి సౌకర్యాలను కల్పించడానికి ప్రణాళిక రచించడం జరిగింది. 26 ప్రాజెక్టులు (19 భారీ, 7 మధ్యతరహా) వచ్చే రెండు మూడు సంవత్సరాలలో పూర్తి చేయడానికి ప్రణాళిక రచించడం జరిగింది. 2022–23లో 13.54 లక్షల ఎకరాలన సాగునీటి సౌకర్యాలను కల్పించేందుకు నిర్ణయించడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం 1 కోటి 25 లక్షల ఎకరాలను సాగునీరు అందించే లక్ష్యాన్ని అతి త్వరలోనే చేరుకునేందుకు కృతనిశ్చయంతో ముందుకు సాగుతున్నది.

2. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించినప్పటి ప్రభుత్వ నిరంతర ప్రయత్నాలు, నిబద్ధతతో చేపట్టిన చర్యలతో నీటి వినియోగ సామర్థ్యం (ఐ.పి.యు)

2016-17లో 47.78 లక్షల ఎకరాల నుండి 2021-2022 నాటికి 97.57 లక్షల ఎకరాలకు పెరిగింది. దీంతో రాష్ట్రంలో వ్యవసాయ సాగు విస్తీర్ణం పెరిగి కొత్త రాష్ట్రంలో రికార్డుస్థాయిలో ఆహార ధాన్యాల ఉత్పత్తిని సాధ్యమైంది.

కాళేశ్వరం ప్రాజెక్టు:

ప్రపంచంలో ఎత్తిపోతల ప్రాజెక్టుల్లో అతి పెద్దదైన, భారీ ఎత్తిపోతల ప్రాజెక్టు కాళేశ్వరం ను తెలంగాణ ప్రభుత్వం రికార్డు సమయంలో నిర్మించింది. కాళేశ్వరం ప్రాజెక్టు కింద 19.63 లక్షల ఎకరాల ఆయకట్టును సృష్టించి, 18.83 లక్షల ఎకరాలను స్థిరీకరించేందుకు ప్రణాళికలు రచించారు. 13 జిల్లాలు, 31 నియోజకవర్గాలు, 121 మండలాలు, 1698 గ్రామాల్లో కాళేశ్వరం ప్రాజెక్టు విస్తరించి ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టు కింద 3 ఆనకట్టలు, 22 లిఫ్టులు, 21 భారీ పంపుహౌజులు, 16 రిజర్వాయర్లు 203 కి.మీ. సొరంగమార్గాలు, 1531 కిలోమీటర్ల పొడవున కాలువలు, 36 నెలల స్వల్ప వ్యవధిలో నిర్మించించడంవలన రికార్డు సృష్టించింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ప్రపంచ ఇంజనీరింగి చరిత్రలోనే అద్భుతం. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సముద్ర మట్టం నుండి 618 మీటర్లు ఎత్తుకు గోదావరి జలాలు ఎత్తిపోయడం జరుగుతున్నది. 45 లక్షల ఎకరాల్లో రెండు పంటలకు సాగునీరందిస్తున్న కాళేశ్వరం-తెలంగాణ గ్రోత్ ఇంజన్ గా మారింది.

పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి:

రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ ప్రభుత్వం కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్ సాగర్, భీమా, ఎల్లంపల్లి, మిడ్ మానేరు, దేవాదుల, భక్త రామదాసు తదితర పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణాన్ని శరవేగంగా పూర్తి చేసింది. ఒకప్పటి కరువు జిల్లా పాలమూరు పచ్చబడి, వలసలు ఆగిపోయాయి. నాగార్జున సాగర్, శ్రీరాంసాగర్, నిజాం సాగర్ తదితర పాత ప్రాజెక్టుల కాల్వలను రాష్ట్ర ప్రభుత్వం ఆధునీకరించింది. రాష్ట్ర వ్యాప్తంగా నదులు, వాగులూ, వంకల పునరుజ్జీవం కోసం3,825 కోట్ల వ్యయంతో 1200 చెక్ డ్యాంల నిర్మాణం జరుగుతున్నది.

మిషన్ కాకతీయ:

నీటి వనరులను పునరుద్ధరించడానికి మిషన్ కాకతీయ ఒక వినూత్న కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. గొలుసుకట్టు చెరువులను పునరుద్ధించడం, పూడికలు తీయడం ద్వారా చెరువులనే ఆధారంగా చేసుకునే చాలావరకు భూములు సాగులోకి వచ్చాయి. అంతేకాకుండా భూగర్భజలాల సామర్థ్యం పెరిగి బావులు, బోర్లలో నీరు ఉబికి పెరిగి సాగుకు ఉపయోగపడుతున్నాయి. దాదాపు 15 లక్షల ఆయకట్టు స్థిరీకరణ జరిగింది. రాష్ట్రంలో ఉన్న మొత్తం 46,531 చెరువుల్లో పూడిక తొలగించి, తూములను, కట్టనలు పఠిష్టంగా నిర్మించడం కోసం ప్రభుత్వం రూ. 5000 కోట్ల రూపాయలు ఖర్చు చేసింది.

కేంద్ర ప్రభుత్వ అమృత్ సరోవర్ పథకానికి మన మిషన్ కాకతీయ ప్రేరణగా నిలిచింది. వివిధ రాష్ట్రాలు మిషన్ కాకతీయ తరహాలోనే చెరువుల పునరుద్ధరణకు పూనుకోవడం మనందరికీ గర్వకారణం.

నీటిపారుదల, కమాండ్ ఏరియా డెవలప్ మెంట్ డిపార్ట్ పరంగా రాష్ట్రం ఎన్నో అవార్డులు కూడా సాధించి దేశంలోనే నీటి పారుదల రంగంలో మందుకు దూసుకుపోతున్నది.

మిషన్ భగీరథ

ముఖమంత్రి కె.చంద్రశేఖర్ రావు మానసపుత్రికగా ప్రవేశపెట్టిన మిషన్ భగీరథ పథకం దేశానికే ఆదర్శంగా నిలిచింది. రాష్ట్రంలోని ప్రతీ మారుమూల పల్లెకు ఈ పథకం ద్వార పైపు లైనుల ద్వారా తాగునీటిని అందిస్తూ ప్రజల దాహార్తిని తీర్చటం జరుగుతున్నది. ఈ పథకం ద్వారా అందిస్తున్న స్వచ్ఛమైన, శుద్ధమైన తాగునీటితో నల్గొండ జిల్లాను పట్టిపీడించిన ఫ్లోరైడ్ రక్కసిని నిర్మూలించడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన మిషన్ భగీరథ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం 'హర్ ఘర్ జల్' పథకం పేరుతో అమలు చేస్తుండటం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం.

మిషన్ భగీరథ 57.01 లక్షల ఇండ్లు, పట్టణ స్థానిక సంస్థల్లో విలీనమైన 649 గ్రామీణ ఆవాసాలు, 121 పట్టణ స్థానిక సంస్థలకు (వీటిలో 7 ఆవాసాలు పాక్షికంగాకా ఓఆర్ఆర్ లోపల ఉన్నాయి), అడవులలో కొండలపై ఉన్న 136

గ్రామీణ ఆవాసాలకు కూఆ ఈ పథకం కింద తాగునీటిని సరఫరా చేస్తున్నారు. అంతే కాకుండా అన్ని పాఠశాలలు, అంగన్వాడీలు, ప్రభుత్వ సంస్థలకు నల్లా కనెక్షను అందించారు. ప్రజలకు 100% తాగునీటిని అందిస్తున్న అతి పెద్ద రాష్ట్రంగా తెలంగాణ దేశంలో ప్రథమ స్థానంలో నిలిచింది. మిషన్ భగీరథ పథకంతో సురక్షిత మంచినీటి సరఫరా జరుగుతున్నదని కేంద్ర జల్ శక్తి మంత్రిత్వశాఖ ప్రకటించింది.

ప్రాజెక్టుకు రూ. 44,933.66 కోట్ల అంచనాతో పరిపాలనా అనుమతులకు మంజూరు చేసినప్పటికీ, ప్రాజెక్టు పూర్తయ్యేనాటికి వాస్తవ వ్యయం రూ. 36,900 కోట్లు మాత్రమే అయ్యింది. ఖచ్చితమైన ప్రణాళికతో, అత్యంత పారదర్శకంగా, ఆధునిక సాంకేతిక పద్ధతులను వినిమోగించి నిర్ణిత సమయంలో పూర్తి చేయడం వల్ల ప్రభుత్వం రూ. 8,033.66 కోట్ల ప్రజాధనాన్ని ఆదా చేయగలిగింది.

విద్యుత్ రంగం:

1. ఏ రాష్ట్రంలో అయిన అభివృద్ధి స్థాయిని కొలిచే అత్యంత ముఖ్యమైన సూచికలలో విద్యుత్ వినియోగం ఒకటి. ఆర్థిక వృద్ధిలో విద్యుత్ రంగం కీలక పాత్ర పోషిస్తుంది. విద్యుత్ అనేది మౌలిక సదుపాయాలలో అత్యంత కీలకమైన అంశాల్లో ఒకటి, రాష్ట్ర సంక్షేమానికి ఎంతో ముఖ్యమైనది.
2. తెలంగాణ ఆవిర్భవించిన నాడు రాష్ట్రంలో స్థాపిత విద్యుదుత్పత్తి సామర్థ్యం 7,778 మోగావాట్లు మాత్రమే ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో జరిగిన అద్భుతమైన కృషివల్ల నేడు తెలంగాణ స్థాపిత విద్యుదుత్పత్తి సామర్థ్యం 18,567 మెగావాట్లకు పెరిగింది. తెలంగాణ ఏర్పడిన తరువాత విద్యుత్తురంగ బలోపేతం కోసం, కరెంటు సరఫరా, పంపిణీ వ్యవస్థలను మెరుగుపర్చడం కోసం ప్రభుత్వం 39,321 రూపాయలను ఖర్చు చేసింది.

పలు వర్గాలకు ఉచిత విద్యుత్:

1. రాష్ట్రంలోని 27.49 లక్షల వ్యవసాయ మోటర్లకు 24 గంటల ఉచిత సరఫరాను ప్రభుత్వం 100 శాతం సబ్సిడీతో అందిస్తున్నది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొత్తగా 8 లక్షల వ్యవసాయ సర్వీస్ కనెక్షన్లు ఇవ్వబడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా పేద వర్గాల ప్రజలకు అందిస్తున్న

ఉచిత విద్యుత్ పథకం ద్వారా 6,00,258 మంది ఎస్.సి. వినియోగదారులకు 3,26,385, ఎస్.టి. వినియోగదారులకు ప్రతి నెలా 101 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందిస్తోంది.

వ్యవసాయానికి 24 గంటలూ నాణ్యమైన విద్యుత్:

దేశంలో మరే ఇతర రాష్ట్రంలో లేని విధంగా అన్ని రంగాలకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరానాని అందిస్తూ తెలంగాణ రాష్ట్రం ముందుకు సాగుతున్నది. రాష్ట్రంలోని 27.49 లక్షల మంది రైతులు 24 గంటల ఉచిత విద్యుత్ ను పొందుతున్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడకముందు అంతులేని కరెంటు కోతలు, పవర్ హాలీడేల నుండి ఆనతి కాలంలోనే తెలంగాణ శాశ్వత విముక్తిని సాధించింది. 2014లో రాష్ట్ర స్థాపిత విద్యుత్తు సామర్థ్యం 7,778 మెగావాట్లు కాగా, నేడు 18,567 మోగావాట్లకు పెరిగింది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ట్రాన్స్మిషన్ నెట్వర్క్‌ని బలోపేతం చేయడానికి 18,874 కోట్ల రూపాలయలను ఖర్చు చేసింది. రాష్ట్ర ప్రభుత్వ 22,722 మంది విద్యుత్ కార్మికుల సర్వీసులను క్రమబద్ధీకరించింది. వ్యవసాయరంగానికి 24 గంటల ఉచిత విద్యుత్ ను అందించేందుకు రూ॥ 11,500 కోట్లను డిస్ట్రిబ్యూషన్ కంపెనీలకు సబ్సిడీగా చెల్లిస్తున్నది.

విద్యుత్ రంగంలో తెలంగాణ రాష్ట్రం సాధించిన ఘనత:

1. 2021–2022 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర తలసరి విద్యుత్ వినియోగం 2126 యూనిట్లు కాగా దేశ తలసరి విద్యుత్ వినియోగం 1255 యూనిట్లు దేశ తలసరి విద్యుత్ వినియోగం కంటే ఇది 69.40 శాతం ఎక్కువ.
2. 27.49 లక్షల మంది రైతులకు 24గంటల ఉచిత కరెంటు సౌకర్యం.
3. తెలంగాణ రాష్ట్ర స్థాపిత విద్యుత్ సామర్థ్యం 2014లో 7,778 మెగావాట్లు కాగా 1, మే 2023 నాటికి 18,567 మెగావాట్లు 2014తో పోల్చితే 2023 నాటికి రెండు రెట్ల కంటే ఎక్కువగా పెరిగింది.
4. 23.03.2014న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గరిష్ట విద్యుత్ డిమాండ్ 13,162 మెగావాట్లు కాగా స్వరాష్ట్రంలో 30.03.2023న నమెదైన గరిష్ట విద్యుత్ డిమాండ్ 15,497 మెగావాట్లు 14,03,2023న రికార్డు

స్థాయిలో విద్యుత్ వినియోగం 297.89 మిలియన్ యూనిట్లు.

5. 2014లో వ్యవసాయరంగ సేవల పరిధిలో ఉన్న విద్యుత్తు కనెక్షన్ల సంఖ్య 19.03 లక్షలు కాగా 01.05.2023 నాటికి 27.49 లక్షలు.
6. రాష్ట్రంలోని మొత్తం విద్యుత్త కనెక్షన్లు 2014లో 1,11 కోట్లు కాగా 01.05.2023 నాటికి 1.78 కోట్లుగా నమోదు అయ్యింది.

విద్యా రంగం

పాఠశాల విద్యాశాఖ:

విధ్యార్థులకు మంచి విద్య, మెరుగైన వసతి, మంచి భోజనం పెట్టాలని, భావితరాలు ఆరోగ్యంగా, ఉన్నతంగా ఎదగాలని తెలంగాణ ప్రభుత్వం ఆలోచన, విద్యార్థులపై పెట్టే ఖర్చును భావితరం బాగుకోసం పెట్టే పెట్టుబడిగా ప్రభుత్వం భావిస్తున్నది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. అందుకే విద్యార్థుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణలు కూడా సత్ఫలితాలనిస్తున్నాయి. రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థలకు చెందిన బడులకు ప్రైవేటు విద్యాసంస్థల నుంచి విద్యార్థుల వలసలు పెరుగుతున్నాయి. 2022-2023 విద్యాసంవత్సరంలో విద్యార్థుల ప్రవేశాల సంఖ్య గణనీయంగా పెరిగింది. లక్షకు పైచిలుకు విద్యార్థులు కొత్తగా ప్రభుత్వ స్కూళ్లలో ప్రవేశాలు పొందారు. నాణ్యమైన విద్యావిధానం, ఇంగ్లీష్ మీడియంలో బోధన, సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం, పౌష్టికాహారం వంటి విద్యాభివద్ధి పథకాలను రాష్ట్ర ప్రభుత్వం సమర్థంగా అమలు చేస్తున్న నేపథ్యంలో విద్యార్థుల నమోదు పెరిగింది.

విద్యారంగంలో వినూత్న వికాసం:

1. దేశంలోకెల్లా అత్యధిక గురుకుల విద్యాలయాల కలిగిన ఏకైక రాష్ట్రం తెలంగాణ.
2. రాష్ట్ర వ్యాప్తంగా 1006 గురుకుల పాఠశాలలో 5,99,537 మంది విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యాబోధన జరుగుతున్నది.
3. గురుకులాల్లో చదివే ప్రతి విద్యార్థిపై సంవత్సరానికి 1 లక్షా 25 వేల రూపాయలు ప్రభుత్వం వెచ్చిస్తున్నది.

4. అన్ని రకాల విద్యాలయాల్లో, హాస్టళ్ళలో సన్నబియ్యంతో భోజనం పెడుతూ, ఉచితంగా పుస్తకాలు, యూనిఫాం అందజేస్తున్నది.
5. 26,065 పాఠశాలు 3దశల్లో మన ఊరు, మన బడి కార్యక్రమం ద్వారా దశలవారీగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం 7,289 కోట్లు కేటాయించింది. దీని వలన విద్యావ్యవస్థ రూపు రేఖలు మారునున్నాయి.
6. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంలో బోధనను ప్రవేశపెట్టడం జరిగింది.
7. రాష్ట్రంలోని 26,815 ప్రభుత్వ పాఠశాలల్లో 23,35,952 మంది పిల్లలు చదువుకుంటున్నారు.
8. సర్వశిక్షా అభియాన్ క్రింద 44,588 పనులను చేపట్టి 38,182 పనులను పూర్తిచేశారు.
9. ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాపౌట్స్ తగ్గుతూ, రిటెన్షన్ పెరుగుతున్నాయిన సర్వశిక్షా అభియాన్ నివేదికలో తెలిపింది.
10. ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు కూడా ఎంతగానో మెరుగుపరడం ద్వారా 1,01,812 అదనపు గదుల నిర్మాణం చేసి 24,623 తాగునీటి వసతి, 24,084 విద్యుత్తు సౌకర్యం, 59,945 టాయిలెట్ల నిర్మాణంతో పాటు 17,578 ప్రహారి గోడలను నిర్మించి ప్రభుత్వ పాఠశాలలో వసతులను పెంచడం జరిగింది.
11. టీ-సాట్ తన నెట్వర్క్ ఛానళ్ల ద్వారా పాఠశాల విద్యపై దృష్టి కేంద్రీకరించి ఈ-లెర్నింగ్ ద్వారా విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నది.

గురుకులా ఘనచరిత్ర:

దేశానికి రోల్‌మాడల్ గా మన గురుకులాలు ఎంతో ఘనతను సాధించాయి. నాణ్యమైన విద్యను అందిచడం ద్వారా మన గురుకులాల నుండి ఇప్పటి వరకు 930 మంది డాక్లర్లు, 1517 మంది ఇంజనీర్లు, 5,450 మంది ఉన్నత విద్యలో చేరి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారుబాట వేసే విధంగా మన గురుకులాలు విద్యను బోదిస్తున్నవి.

ఇంటర్మీడియట్ విద్యా శాఖ:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్‌మీడియట్ విద్యా శాఖ పై ప్రత్యేక దృష్టి సారించి జూనియర్ కళాశాలల సంఖ్యను పెంచడం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించ గలుగుతున్నాం.

ఉన్నత విద్యాశాఖ:

2 జూన్ 2014 నుండి 31 మార్చి 2023 వరకు చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల నివేదిక:

1. ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో విద్యార్థుల నమోదుకు సంబంధించి స్థూల నమోదు నిష్పత్తి 36.2. ఇది జాతీయ సగటుకంటే ఎక్కువ. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంస్కరణల కారణంగా ఉన్నత విద్యార్జనలో నాణ్యత ప్రమాణాలు ఆశించిన స్థాయిలో పెరిగాయి.
2. ప్రతీ అసెంబ్లీ నియోజక వర్గంలో ఒక ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఉండేలా ఉ న్నత విద్యాశాఖ చర్యలు చేపట్టింది. ఫలితంగా రాష్ట్ర ఆవిర్భావం తర్వాత 15 కొత్త డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేశారు.
3. 34 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలకు కొత్త భవనాల నిర్మాణం కోసం నిధులు కేటాయించారు.
4. విద్యారంగంలో వెనుకబడిన జిల్లాల్లో ఏడు మోడల్ డిగ్రీ కాలేజీలను స్థాపించారు.
5. తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సెంటర్ ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంచి వారి ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తున్నారు.

సాంకేతిక విద్య:

1. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత సాంకేతిక విద్యాశాఖ అవసరాలకోసం 127.33 కోట్ల రూపాయల ఖర్చుతో 17 కొత్త భవనాలను నిర్మించారు.
2 390 మంది కాంట్రాక్టు లెక్చరర్లు, 129 మంది కాంట్రాక్టు వర్క్‌షాపు అటెండెంట్లను రెగ్యులరైజ్ చేశారు.

3. రాష్ట్ర ఏర్పాటు తర్వాత 12 కొత్త ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలను స్థాపించారు. వీటిలో 4మహిళా పాలిటెక్నిక్‌లు కాగా ఒకటి ఎస్టీ బాలురకు కేటాయించారు. దీంతో ప్రభుత్వ ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల్లో విద్యార్థినీ, విద్యార్థుల సంఖ్య 10,760 నుండి 12,300 కు పెరిగింది.
4. సాంకేతిక విద్యాశాఖ తీసుకొచ్చిన సంస్కరణలతో డిప్లమా కోర్సుల పరీక్షా ఫలితాల్లో 39శాతం పురోగతి సాధ్యమైంది.

వైద్యం, ఆరోగ్యం

తెలంగాణ ప్రభుత్వం వైద్యారోగ్య రంగంపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రతి సంవత్సరం బడ్జెట్ లో కేటాయింపులు పెంచుతూ, పెద్ద రాష్ట్రాల్లో తలసరి వైద్య బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణ దేశంలోని తొలి స్థానంలో నిలిచింది. ఈ ఏడాది తలసరి కేటాయింపు రూ. 3. 532 గా నమోదైంది.

ప్రజల ఆరోగ్య సంరక్షణ, వైద్యారోగ్యరంగాభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం వైద్య, విద్యా, రంగంలో విప్లవాత్మకమైన కార్యక్రమాలు, పథకాలను చేపడుతూ వస్తున్నది. ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పటిష్టమైన చర్యలతో తెలంగాణ రాష్ట్రం 'ఆరోగ్య తెలంగాణ' గా అవతరించింది. తెలంగాణ రాష్ట్రం వైద్యారోగ్య రంగంలో సాధించిన ప్రగతి దేశంలోని ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది. శిశువులు, మహిళలు, గర్భిణిలు, బాలింతలు, వృద్దులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు మొదలైన వారి అవసరాలకు అనుగుణంగా వైద్యారోగ్యరంగాన్ని బలోపేతం చేసేందుకు సమర్థవంతమైన కార్యచరణను అమలు చేస్తూ పురోగమిస్తున్నది.

కేసిఆర్ కిట్‌లు:

మగబిడ్డకు రూ. 12,000/-, ఆడబిడ్డకు 13,000 మొత్తాన్ని నాలుగు విడతలలో తల్లులకు ప్రసవానంతర పరీక్షల నుండి టీకాల వరకు ఇవ్వడమవుతున్నది. అదనంగా, నవజాత శిశువులు మరియు తల్లుకు మద్ధతుగా 16 వస్తువుల కిట్‌ను అందించడమవుతున్నది. ఇప్పటి వరకు ఈ పథకం కింద 13. 91 లక్షల మంది మహిళుల లబ్ధి పొందారు.

కేసిఆర్ న్యూట్రీషియన్ కిట్:

కేసిఆర్ న్యూట్రీషియన్ కిట్ వలన గర్భిణి స్త్రీలకు అందజేస్తున్న ఎకైక రాష్ట్రం తెలంగాణ. దీని ద్వారా దాదాపు 6 లక్షల మంది ఇప్పటి వరకు లబ్ధి పొందారు.

కంటి వెలుగు:

"నివారించదగిన అంధత్వ రహిత తెలంగాణ" ను నిర్మించాలనే లక్ష్యంతో 18 జనవరి, 2023 తేదిన ఖమ్మం జిల్లాలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడమైనది. మొదటి దశలో 1.54 కోట్ల మందికిపైగా పరీక్షలు నిర్వహించి 25 లక్షల మందికి రీడింగ్ గ్లాసెస్, మరో 20 లక్షల మందికి కంటి అద్దాలు అందించబడ్డాయి.

బస్తీ దవాఖానాలు:

బస్తీ దవాఖానా అనేది జీహెచ్ఎంసీలోని పట్టణ పేదలకు నాణ్యమైన ఆరోగ్య సేవలను అందించడానికి ఉద్దేశించినది. ఒక బస్తీ దవాఖానా 5,000–10,000 జనాఖాకు సేవలను అందిస్తుంది. ప్రస్తుతం జీహెచ్ఎంసీ ప్రాంతంలో 321 బస్తీదవఖానాలు సేవలు అందిస్తున్నాయి. బస్తీ దవాఖానాల్లో 2022 డిసెంబర్ వరకు 2,11,23,408 మంది చికిత్స చేసుకున్నారు. ఇందుకోసం ప్రభుత్వం రూ. 94.87 కోట్ల రూపాయలు ఖర్చు చేసింది.

తెలంగాణ డయాగ్నస్టిక్స్:

తెలంగాణ డయాగ్నస్టిక్స్‌లో ఉచిత వ్యాధి నిర్ణారణ పరీక్షలు చేస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం 20 తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్‌లు సేవలందిస్తున్నాయి. వీటిలో 60 రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారు, అన్ని జిల్లాల్లో కూడ ఇలాంటి హబ్‌లను ఏర్పాటు చేస్తున్నారు. ఈ సెంటర్‌ల ద్వారా మే 2023 వరకు 1,50,91,872 టెస్టులను నిర్వహించడం జరిగింది. దీని ద్వారా 42,33,046 ప్రజలు లబ్ధి పొందగా 233.38 కోట్ల రూపాయలు ఖర్చు అయినవి.

ఆరోగ్యశ్రీ:

"ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన-ఆరోగ్యశ్రీ" పథకాలను 18 మే 2021 న విలీసం చేశారు. ఆరోగ్యశ్రీ లబ్దిదారులందరూ "ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన-ఆరోగ్యశ్రీ" పథకం పరిధిలోకి వస్తారు. ఈ పథకం ద్వారా ఒక్కో కుటుంబానికి సంవత్సరానికి గరిష్ట కవరేజి పరిమితి రూ. 2 లక్షల నుండి రూ. 5 లక్షలకు పెరిగింది. మే 2023 వరకు 15,39,994 మంది ఆరోగ్యశ్రీ సేవలను నియోగించుకున్నారు. ఇందుకోసం రూ. 6,823,59 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసింది.

ఉచిత డయాలసిస్ కార్యక్రమం:

కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఆరోగ్యశ్రీ కింద ఉచిత డయాలసిస్ సేవలు అందిస్తున్నారు. ఇందుకోసం 43 డయాలసిస్ కేంద్రాలు పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ మోడ్ (పిపిపి) కింద పనిచేస్తున్నాయి. దేశంలో తొలిసారిగా సింగిల్ యూజ్ డయాలైజర్, ట్యూబ్‌లు వినియోగిస్తున్నారు. ఈ పథకం ద్వారా 2022 వరకు 67,049 మంది రోగులు డయాలసిస్ చేయించుకోగా, ప్రభుత్వం రూ. 698. 08 కోట్లు ఖర్చు చేసింది. డయాలసిస్ చేసుకుంటున్న వారికి ఆసరా పెక్షన్ సౌకర్యం కూడా కల్పించ బడుతుంది.

108/102 సేవలు(అత్యవసర ఆరోగ్య రవాణా సేవలు):

108 అంబులెన్స్‌లు అత్యవసర పరిస్థితులలో రోజూ ప్రమాదాలబారిన పడిన అనేక మందిని ఆసుపత్రులకు చేరవేస్తూ, ప్రాణాలను కాపాడుతున్నాయి, ప్రస్తుతం 424 అంబులెన్స్‌లు సేవలు అందిస్తున్నాయి. రాష్ట్రం ఏర్పడిన తర్వాత 298 కొత్త అంబులెన్స్‌లు కొనుగోలు చేయడంతో పాటు, 100 అంబులెన్స్‌లు విరాళంగా స్వీకరించారు. ఈ సేవల ద్వారా మే 2023 వరకు 43,94,413 మందికి సేవలు అందించగా ప్రభుత్వం రూ. 632. 17 కోట్లు ఖర్చు చేసింది.

మెడికల్ కళాశాలలు:

తెలంగాణ రాష్ట్రం ఏర్పడే 2014 నాటికి, 700 ఎంబిబియస్ సీట్లతో కేవలం 5 మెడికల్ కాలేజీలు మాత్రమే ఉన్నాయి (ఉస్మానియా, గాంధీ, వరంగల్ కాకతీయ, అదిలాబాద్ రిమ్స్). కానీ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మరో 4 మెడికల్

కాలేజీలు (సిద్ధిపేట, మహబూబ్‌నగర్, నల్గొండ, సూర్యపేట, నర్సంపేట, మహబూబాబాద్ మొదలైన ప్రాంతాల్లో) ప్రారంభించడంతో ఎంబిబియస్ సీట్లు 1640కి పెరిగాయి. ఇలా ప్రస్తుతం రాష్ట్రంలో 33 ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో 4440 మెడికల్ సీట్లు అందుబాటులోకి వచ్చాయి. అంతే కాకుండా రాష్ట్రం నలుమూలల మెడికల్ కాలేజీలు మంజూరు చేసి రాష్ట్రంలో వైద్యరంగానికి పెద్దపీట వేయడం జరుగుతుంది.

నిమ్స్ హాస్పటల్ విస్తరణ, అభివృద్ధి:

పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైనెన్స్(నిమ్స్) దవాఖానకు రోగుల తాకిడి పెరుగుతున్న నేపథ్యంలో దానిని విస్తరించాలని ముఖ్యమంత్రి కేసిఆర్ సంకల్పించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనాపరమైన అనుమతులను మంజూరు చేసింది. నిమ్స్ విస్తరణకు రూ.1571 కోట్లతో రూపొందించిన డీపిఆర్‌కు ఆమోదం తెలిపింది. నిమ్స్ విస్తరణ, కొత్త భవనాల నిర్మాణం కోసం ఎర్రమంజిల్‌లోని ఆర్‌అండ్‌బీ శాఖకు చెందిన స్థలాన్ని వైద్యారోగ్యశాఖకు బదిలీ చేసింది.

ప్రస్తుతం నిమ్స్ దవాఖానలో 1800 పడకలు అందుబాటులో ఉన్నాయి. దానికి అనుబంధంగా కొత్తగా నిర్మించనున్న భవనంలో మరో 2000 ఆక్సీజన్ పడకలను ఏర్పాటు చేయనున్నారు. దీంతో నిమ్స్‌లో మొత్తం పడకల సంఖ్య 3800కు పెరుగుతుంది. ఇదిలా ఉండగా హైదరాబాద్ నగరం నలువైపులా నిర్మించనున్న 4 టిమ్స్ సూపర్‌స్పెషాలిటీ దవాఖానాల్లో 4000 పడకలు, వరంగల్ సూపర్ స్పెషాలిటీ దవాఖానలలో 2000 పడకలు, నిమ్స్‌లో 2000 పడకలు అదనంగా అందుబాటులోకి రానున్నాయి.

వరంగల్ లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్:

వరంగల్ లో అత్యాధునిక సౌకర్యాలతో రూ.1200 కోట్ల వ్యయంతో సూపర్ స్పెషాలిటీ హస్పటల్ 59 ఎకరాల్లో ఈ హస్పటల్ నిర్మాణం జరుగుతున్నది. 24 అనంతస్తులతో రూపుదిద్దుకుంటున్న ఈ భవనంలో 34 విభాగాల్లో సూపర్ స్పెషాలిటి వైద్య సేవలు అందిస్తారు.

ఐదు అంచెల విధానంలో వైద్యరంగం అభివృద్ధి:

తెలంగాణ రాష్ట్రం సిద్ధించకముందు ఉమ్మడిరాష్ట్రంలో అవలంభించిన మూడు అంచెల వైద్య విధానానికి స్వస్తి పలికి ఐదు అంచెల విధానం అమలు చేయడం ద్వారా ప్రజలకు వైద్యం మరింత చేరువైందని దాని ద్వారా ఆరోగ్యం తెలంగాణను సాధించుకోవడంలో సులభతరం అయ్యింది.

సంక్షేమ కార్యక్రమాలు

తెలంగాణ రాష్ట్రం సోషల్ వెల్ఫేర్‌కు రూ. 33,443.14 కోట్లు కేటాయించి పెద్దరాష్ట్రాలు అయిన ఉత్తప్రదేశ్-24,420 కోట్లు, మధ్యప్రదేశ్-10,892 కోట్లు, గుజరాత్-7,160 కోట్లు, కర్ణాటక-22,337 కోట్లు, రాజస్థాన్-15,563 కోట్లు కేటాయించగా దేశంలో చిన్న రాష్ట్రం అయినప్పటి వారి కంటే ఎక్కువగా కేటాయించింది.

సాంఘిక సంక్షేమానికి ప్రతి ఏటా బడ్జెట్‌ను కేటాయిస్తూ 2015 నుండి 2023 వరకు మొత్తం 2,29,405.14 కోట్ల రూపాయాలు కేటాయించి సగటున ప్రతి సంవత్సరం రూ.25,489.46 కోట్లు కెటాయిస్తున్నది.

తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక అన్ని వర్గాల ప్రజలకు బరోసాను ఇచ్చే విధంగా వృద్ధులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు, బీడి కార్మికులకు, చేనేత కార్మికులకు ఇలా అర్హులైన వారికి మొత్తం 44,82,682 మందికి ఆసరా పించన్లు ఇవ్వడం జరుగుంది.

పేదింటి ఆడబిడ్డల పెండ్లి కానుకగా కళ్యాణ లక్ష్మి/షాదీముబారక్ అనే పథకం ద్వారా రాష్ట్రంలో ఇప్పటి వరకు ఈ పథకం ద్వారా 12,69,843 లబ్ది పొందారు.

దళిత బంధు:

అత్యధిక మందికి రెక్కల కష్టమే జీవనాధారంగా బ్రతుకున్న అట్టడుగు స్థానంలో నిలిచిన దళితులను అభివృద్ధిలో భాగస్వాయ్యం చేసే ఉన్నతమైన ఆలోచనలతో దేశంలోని ఏ రాష్ట్రంలోనే లేనివిధంగా సీఎం కేసిఆర్ గారు చూపిన మార్గమే దళితబంధు పథకం. ఈ పథకం ద్వారా అణగారిన వర్గాల వారి జీవితంలో వెలుగులు నింపడానికి ప్రవేశపెట్టిన ఈ పథకం నిర్విఘ్నంగా ముందుకుసాగుతున్నది. తొలుత హుజురాబాద్ అసెంబ్లీ నియోజక వర్గంలో

18.021 మందికి 10 లక్షల చొప్పున అందజేసిన ప్రభుత్వం ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం38,323 మంది లబ్దిదారుల ఖాతాల్లో నిధులను అమలు చేసింది. హుజురాబాద్ లో పూర్తిస్థాయిలో అమలు చేయగా, మిగిలిన 118 నియోజకవర్గాల్లో 1,100 మంది చొప్పున దళితబంధు పథకం ద్వారా ఆర్థిక సాయాన్ని అందజేయాలని నిర్ణయించింది. అందుకోసం బడ్జెట్‌లో రూ. 17,700 కోట్లు కేటాయించింది.

రైతుబంధు:

రైతుల పెట్టుబడి సమస్యను పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం వినూత్నమైన, ఆదర్శవంతమైన నిర్ణయం తీసుకున్నది.

రైతుకు పంట సమయంలో పెట్టుబడి తెచ్చుకొని అప్పుల పాలయ్యే క్షోభను తప్పించి ప్రభుత్వమే పంటసాయం ఇస్తున్నది.

స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఎన్నడూ ఏ ప్రభుత్వమూ రైతు పక్షాన నిలబడి ఇంతగొప్ప నిర్ణయం తీసుకోలేదు.

2018 మే 10న కరీంనగర్ జిల్లా, హుజురాబాద్ నియోజవర్గంలోని శాలపల్లి–ఇందిరానగర్ వద్ద సీఎం కేసీఆర్ రైతుబంధు పథకాన్ని ప్రారంభించారు.

రాష్ట్ర ప్రభుత్వం 2018 నుండి మే 2023 నాటికి 10 విడతల్లో 65,00,588 మంది రైతులకు 65,910.32 కోట్ల రూపాయలను పంట పెట్టుబడి సాయంగా అందజేసింది.

రైతుల కుటుంబాల్లో వెలుగులు నింపుతున్న రైతుబంధు పథకాన్ని ఐక్యరాజ్య సమితి ప్రశంసించడం రైతు సంక్షేమం పట్ల తెలంగాణ ప్రభుత్వానికున్న చిత్తశుద్ధిని చాటుతున్నది.

రైతు భీమా:

రాష్ట్రంలో మొత్తం 65 లక్షల మంది రైతుల్లో 50 లక్షల మందికి పైగా రైతులు ఈ పథకం పరిధిలోకి వస్తారు.

ఇందుకయ్యే మొత్తం ప్రీమియాన్ని ప్రభుత్వమే భరిస్తుంది. 2018 ఫిబ్రవరి 26న కరీంనగర్ లో రైతు సమన్వయ సమితుల ప్రాంతీయ అవగాహన సదస్సులో

సీఎం కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. 2018 ఆగష్టు 14న పథకం ప్రారంభమైంది.

ఈ పథకం కింద మరణించిన రైతు కుటుంబానికి 10 రోజుల్లో రూ. 5 లక్షల భీమా సొమ్ము అందిస్తున్నారు. మరణానికి కారణం ఏదైనా సరే....మరణ ధ్రువీకరణ పత్రం వుంటే ఆ కుటుంబానికి (నామినీకి) భీమా అందుతుంది.

గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర రైతుబంధు సమితులు రైతులతో భీమా చేయిస్తాము. ప్రభుత్వమే రైతులందరికీ ఎల్.ఐ.సి. సంస్థ ద్వారా గ్రూప్ ఇన్సూరెన్స్ చేయిస్తుంది. చిన్నకారు, సన్నకారు, పెద్ద రైతు అనే తేడా లేకుండా రైతులందరికీ భీమా సౌకర్యం వర్తిస్తుంది.

ఈ పథకం ప్రారంభమైనప్పటి నుండి 2023 మే వరకు రూ. 5,383.83 కోట్లను ప్రభుత్వం భీమా ప్రిమియంగా చెల్లించింది. ఇప్పటివరకు 99,297 మంది రైతులు మరణించగా వారి కుటుంబాలకు రూ. 4,964. 85 కోట్ల భీమా అందింది.

రైతు భీమా పథకానికి ఐక్యరాజ్యసమితి గుర్తింపు లభించడం తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణం.

వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా:

తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు రైతులు దశాబ్దాల తరబడి కరెంటు కష్టాలు అనుభవించారు. రోజుకు కనీసం 3 లేదా 4గం॥ల కరెంటు కూడా రాకపోయేది. దీంతో పంటలు ఎండిపోయి రైతులు విపరీతంగా నష్టపోయేవారు.

వచ్చే కరెంటు కూడా లో ఓల్టేజిది కావడంతో మోటార్లు కాలిపోయేవి. ట్రాన్స్ ఫార్మర్లు పేలిపోయేవి. ఈ కష్టాలన్నింటికీ తెరదించుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని 27 లక్షల రైతుల వ్యవసాయ మోటార్లకు 24 గంటలూ నాణ్యమైన విద్యుత్ ను ఉచితంగా అందిస్తున్నది.

ఉమ్మడి రాష్ట్రంలో 19లక్షల వ్యవసాయ కరెంటు మోటార్ కనెక్షన్లు ఉంటే, తెలంగాణ ప్రభుత్వం కొత్తగా 8 లక్షల మెటార్లకు విద్యుత్ కనెక్షన్లు ఇచ్చి దేశంలో వ్యవసాయ రంగానికి 24 గంటలపాటు వ్యవసాయానికి ఉచితంగా నాణ్యమైన కరెంటు ఇచ్చే ఏకైక రాష్ట్రం తెలంగాణ నిలిచింది.

ఇలా అన్ని రకాలుగా రైతులకు రైతురుణ మాఫీ, రైతులకు రుణాలు,వ్యవసాయ యాంత్రీకరణ, వడ్డీలేని రుణాలు, పావలా వడ్డీ పథకం, రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, నకిలీ విత్తనాలపై పీడీ యాక్టు, రైతుబంధు సమితులు, వ్యవసాయ విస్తరణాధికారులు, రైతు వేదికల ఏర్పాటు, సమీకృత మార్కెట్ల నిర్మాణం వంటి ఎన్నో పథకాలు ప్రారంభించి దేశానికి రైతే రాజు అనే నినాదాన్ని నిజం చేసే దిశగా ఎన్నో సంస్కరణలు చేశారు.

పరిపాలనా సంస్కరణలు

ప్రభుత్వ పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేయడం కోసం తెలంగాణ ప్రభుత్వం అత్యంత సాహసోపేతంగా పరిపాలనా సంస్కరణలు అమలు చేసింది. ఏకకాలంలోనే పరిపాలనా విభాగాల పునర్విభజ చేపట్టింది. కొత్త పరిపాలనా విభాగాలను కూడా ఏర్పాటు చేసింది.

కొత్త జిల్లాల ఏర్పాటు..

2016 అక్టోబర్ కు ముందు తెలంగాణలో 10 జిల్లాలుండేవి. ఒక్కో జిల్లాలో సగటున 35 లక్షలకు పైగా జనాభా ఉంది. దీని వల్ల పరిపాలన కష్టతరమయ్యేది. కొన్ని చోట్ల జిల్లా కేంద్రాలకు, కార్యాలయాలకు పోవాలంటే 200 నుంచి 250 కి.మీ.ల దూరం ఉండేది. దీంతో జిల్లా కేంద్రాల అధికారులు గ్రామాలకు పోవాలన్నా, ప్రజలు జిల్లా కేంద్రాలకు వెళ్లాలన్నా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనేవారు. జిల్లాలో కుటుంబాల సంఖ్య 10 లక్షలుండేది. దీంతో ఎవరి పరిస్థితి ఏంటో తెలుసుకోవడం అధికారులకు కష్టం అయ్యేది. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల నిర్వహణ కష్టం అయ్యేది. దీంతో అధికారులకు ప్రజల సమస్యలపై ఫోకస్ చేయడం కష్టంగా వుండేది.

ఈ సమస్యలను అధిగమించటానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్‌వ్యవస్థీకరణ చట్టం-1974 ప్రకారం తెలంగాణలో మరో 23 కొత్త జిల్లాలను ఏర్పాటు చేసి, జిల్లాల సంఖ్యను 33 వరకు పెంచింది. దీంతో చిన్న పరిపాలనా విభాగాలతో సమర్ధవంతమైన పాలన జరుగుతున్నది. కొత్త జిల్లాలను 2016 అక్టోబర్ 11న ప్రారంభించారు. రెవెన్యూ డివిజన్ల సంఖ్యను 43 నుంచి 74 వరకు, మండలాల సంఖ్యను 459 నుంచి 612 వరకు, గ్రామ పంచాయితీల

సంఖ్యను 7855 నుంచి 12,769 వరకు పెంచింది. అంతే కాకుండా పోలీస్ కమిషనరేట్, సబ్ డివిజన్లు, సర్కిల్స్, పోలీస్ స్టేషన్లు, మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పోరేషన్ల్ సంఖ్యను కూడా పెంచి ప్రజలకు పాలనను మరింత చేరువయ్యేలా చేసింది.

నూతన జిల్లాల ఏర్పాటుతో పరిపాలనా సౌలభ్యం, ప్రయోజనాలు..

ప్రభుత్వ శాఖలన్నింటి నూతన విభాగాలను ఆ జిల్లాల్లో ప్రభుత్వం ఏర్పరచింది. దీంతో ప్రజలు గంట సేపట్లోనే తమ జిల్లాలోని ఏ ప్రదేశానికైనా వెళ్లే అవకాశం కలిగింది. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు, పర్యవేక్షణ అధికారులకు సులభమవుతున్నది. స్థానిక పరిస్థితులు, వనరులు, ప్రత్యేకతలు, ప్రజల అవసరాలు, సామాజిక స్థితిగతులపై అధికారులకు పూర్తి అవగాహన కలుగుతున్నది. స్థానిక వనరులను గుర్తించి, అభివృద్ధి నమూనాల రూపకల్పన చేయడం సులువవుతుంది. కేంద్రప్రభుత్వం అమలు చేసే కొన్ని కార్యక్రమాలను కూడా జిల్లా యూనిట్ గానే నిర్వహిస్తారు. దీని వల్ల ఎక్కువ జిల్లాలున్న రాష్ట్రాలకు మేలు కలుగుతుంది. కొన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కేంద్రాల్లో పెడతారు. ఒక్కో కలెక్టర్ పరిధిలో రెండు, మూడు లక్షల కుటుంబాలు మాత్రమే వుండటం వల్ల పేదరికంపై యుద్ధం చేయడానికి వీలవుతున్నది.

రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఏజెన్సీ, అటవీ ప్రాంతాలు వున్నాయి. అటవీ రక్షణ. గిరిజనుల కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేయడం అధికారులకు సులవుతుంది. కొన్ని జిల్లాల్లో ఎస్సీ జనాభా ఎక్కువ వుంది. అక్కడ ఎస్సీల కోసం ప్రత్యే కార్యక్రమాలు చేయడం జరుగుంది. పట్టణ ప్రాంత అవసరాలకు తగ్గ కార్యక్రమాలు చేస్తున్నారు. ముస్లీం, మైనారిటీలపై ఎక్కువ దృష్టి పెట్టటానికి వీలవుతున్నది. అటవీ శాతం తక్కువ ఉన్న జిల్లాల్లో పర్యావరణ సమతుల్యానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతున్ననది. ఉత్సాహవంతులైన యువ కలెక్టర్లను కొత్త జిల్లాలకు కేటాయించడంతో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా జరుగుతున్నాయి.

రాష్ట్రం ఏర్పడిన తర్వాత పాత 10 జిల్లాలను 33 జిల్లాలుగా, డిజన్లు 43 నుండి 74 గా, మండలాలు 459 నుండి 612 కు, గ్రామపంచాయితీలు 7855 నుండి 12769 కు, పోలీసు కమిషనేరేట్ల పరిధి 2 నుండి 9, సబ్ డివిజన్లు 139 నుండి 163, సర్కిల్స్ 688 నుండి 717 , పోలీస్‌స్టేషన్ల 712 నుండి 814, మున్సిపాలిటీలు 68 నుండి 142, మున్సిపల్ కార్పొరేషన్లు 6 నుండి 13 కు పెంచి రాష్ట్రంలో పాలనను వేగవంతం చేశారు.

దేశంలోని చాలా రాష్ట్రాలు జిల్లాల విభజన ద్వారా పరిపాలన సులభతరం అవుతుందని మన రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకొని నూతన జిల్లాలు ఏర్పాటు చేసుకుంటున్నవి.

హరితహారంతో ఆకుపచ్చని తెలంగాణ..

1. ఆకుపచ్చని తెలంగాణను ఆవిష్కరించడమే లక్ష్యంగా తెలంగాణకు హరితహారం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు గారు 3 జూలై 2015న ప్రారంభించారు.
2. భూమిపై పచ్చదనాన్ని పెంచేందుకు చైనా, బ్రెజిల్ తర్వాత జరుగుతున్న మానవ మహా ప్రయత్నం "తెలంగాణకు హరితహారం".
3. తెలంగాణలో పచ్చదనాన్ని 33 శాతానికి పెంచేందుకు ప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని ఉద్యమ స్ఫూర్తితో అమలు చేస్తున్నది.
4. గత పదేళ్ళలో రూ. 10,822.46 కోట్ల వ్యయంతో 273.33 కోట్ల మొక్కలు నాటారు.
5. హరితహారంతో తెలంగాణ రాష్ట్రంలో గ్రీన్ కవర్ 7.7 శాతం పెరిగినట్లు ఫారెస్ట్ ఆఫ్ ఇండియా 2021 పేర్కొన్నది.
6. ప్రపంచలో ఎక్కడా లేనివిధంగా వినూత్న పద్ధతిలో, అన్ని వర్గాల భాగస్వామ్యంతో 'గ్రీన్ బడ్జెట్ (హరితనిధి) తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసింది.
7. దేశంలోనే తెలంగాణ హరిత నిధిని ఏర్పాటు చేసిన మొట్టమొదటి రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఖ్యాతికెక్కింది.

8. 2023 వర్షాకాలంలో 9వ విడత హరితహారం కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఈ విడతలోమొత్తం 19.29 కోట్ల మొక్కలను నాటడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందుకోసం 14,864 నర్సరీలలో 30.29 కోట్ల మొక్కలు అందుబాటులో ఉన్నాయి.
9. తెలంగాణ రాష్ట్రం హరితహారం లక్ష్యం 230 కోట్ల మొక్కలు నాటడం కాని ఆ లక్ష్యాన్ని అధిగమించి 273.33 కోట్ల మొక్కలు నాటింది. 2022 నాటి వరకు దీని కోసం 10,822.46 కోట్ల రూపాయలు ఖర్చుచేసింది.

ఇతర ప్రతిష్టాత్మక కార్యక్రమాలు

పల్లె ప్రగతి:

గ్రామీణ ప్రాంతాలలోని జీవన ప్రమాణాలను పెంచడం, గ్రామ పంచాయితీల (జిపిల) పాలనను మెరుగుపరచడం అనే రెండు లక్ష్యాలతో 2019నలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడమైనది. ఈ కార్యక్రమం క్రింద గ్రామ పంచాయితీలన్నింటిలో డంప్‌యార్డులు, వైకుంఠదామాల నిర్మాణం చేపట్టడమైనది. ప్రతి గ్రామ పంచాయితీకి వేరుచేయబడిన చెత్త రవాణా కోసం ఒక ట్రాక్టర్ మరియు ట్రాలీని సమకూర్చడమైనది. తెలంగాణకు హరితహారం క్రింద గ్రామ పంచాయితీల్లో నాటిన మొక్కలకు నీటిని అందించడానికి ఒక వాటర్ ట్యాంకర్‌ను సమకూర్చడమైనది. పల్లెప్రగతి క్రింద ఇంకుడు గుంతలు, ప్రకృతి పార్కులు, డ్రైయింగ్ ప్లాట్‌ఫాం, రైతు వేదికలు కూడా నిర్మించడమైనది. రాష్ట్ర ఏర్పాటు నుండి ఈ కార్యక్రమం క్రింద మొత్తం రూ.16,496 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేయడమైనది.

ఈ కార్యక్రమం కారణంగా జాతీయ పంచాయితీ ఆవార్డులలో తెలంగాన 13 అవార్డులకు కైవసం చేసుకుంది.

పట్టణ ప్రగతి:

పట్టణాలలో ప్రాథమిక అవసరాలను, పారిశుద్ధ్యాన్ని అందించే లక్ష్యంతో పట్టణీకీకరణ భవిష్య డిమాండ్ల నిమిత్తం సవివరణమైన ప్రణాళికలను ఏర్పాటు చేయడానికి 2020లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిండమైనది. ఈ కార్యక్రమం

ద్వారా పట్టణ మౌలిక సదుపాయాలలో అంతరాలను పబ్లిక్ టాయిలెట్లు, ఓపెన్ జిమ్‌లు, వీధి విక్రయ ప్రాంతాలలోషెడ్లు, వైకుంఠదామాలు, సమీకృత వెజ్ & నాన్‌వెజ్ మార్కెట్లు, తోటలు, వ్యర్థాల నిర్వహణ వంటి బహిరంగ ప్రదేశాల రూపకల్పన, పట్టణ ప్రాంతాల్లో పచ్చదనం నిమిత్తం సంఘటిత చర్యలను చేపట్టడం ద్వారా పరిష్కరించడమైనది.

రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి పట్టణ ప్రగతి క్రింద మొత్తం రూ. 6846 కోట్ల వ్యవయాన్ని ఖర్చు చేయడమయింది. ఈ చర్యల కారణంగా, తెలంగాణలోని 7 మున్సిపల్ సంస్థలు స్వచ్ఛ సర్వేక్షణ అవార్డులు–2022 ను గెలుచుకున్నాం.

ధరణి:

భూ యాజమాన్య హక్కులపై స్పష్టత ఇవ్వడానికి 'భూ రికార్డుల సమగ్ర ప్రక్షాళన':

ఉమ్మడి రాష్ట్రంలో తమ భూములకు పట్టాలు రాక అలసిపోయిన తెలంగాణ రైతులు, స్వయం పాలనలో భూవివాదాలను పరిష్కరించుకొని, భూమి హక్కులను వివాదరహితంగా సుస్థిరం చేసుకున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న సామోసోపేత నిర్ణయం ద్వారా ప్రభుత్వం భూ రికార్డుల ప్రక్షాళన చేపట్టి, ఎవరిభూమి వాళ్లకే అప్పజెప్పింది. 2017 సెప్టెంబర్ 15 నుండి డిసెంబర్ 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం రెవెన్యూ స్పెషల్ డ్రైవ్ ను విజయవంతంగా నిర్వహించింది. రెవెన్యూ గ్రామం యూనిట్‌గా భూ రికార్డుల ప్రక్షాళన జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లోని 94 శాతం భూముల విషయంలో స్పెషల్ డ్రైవ్‌లో స్పష్టత వచ్చింది. ఏ భూమికి ఎవరు యాజమానో తేలింది. ఈ వివరాల ఆధారంగానే ధరణి ద్వారా కొత్త పాస్ పుస్తకాల జారీ చేశారు, రైతుబంధు పంట పెట్టుబడి సాయం పథకాన్ని పకడ్బందీగా అమలు చేశారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం పథకాలు సక్రమంగా అమలై వివాదాలకు తెరపడింది.

ధరణి రెవెన్యూ పరిపాలనలో సురక్షితమైన, టాంపర్–ప్రూఫ్, విచక్షణ రహిత సేవలను అందించే ఒక వినూత్నమైన, అత్యంతాధునిక ఆన్‌లైన్ పోర్టల్ భూమి రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ సమయాన్ని అనేక గంటల నుండి 3–5 నిమిషాలకు తగ్గించగా, 16.6 లక్షల భూమి రిజిస్ట్రేషన్లు, మ్యూటేషన్లు 2 సంవత్సరాలలోపు పూర్తయ్యాయి.

యాదగిరి గుట్ట నిర్మాణం:

తెలంగాణ రాష్ట్రం ఎర్పడిన తర్వాత ఆలయాల నిర్మాణం పై శ్రద్ధ వహించింది. దానిలో భాగంగానే ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన యాదగిరిగుట్టను ముఖమంత్రి కె. చంద్రశేఖర్ రావు గారు 28 మార్చి 2022 న ప్రారంభించారు. ప్రభుత్వం యాదగిరి గుట్టను ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నది. ప్రభుత్వ నిధులతో చేపడుతున్న ఆలయ అభివృద్ధి పనులతో యాదాద్రి క్షేత్రం మహిమాన్వితంగా వెలుగొందుతున్నది.

అమర వీరులకు నివాళిగా మహా స్మృతి కేంద్రం:

తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన అమర వీరుల స్మృతికి ఘనంగా నివాళులు అర్పించేందుకు, అమరుల త్యాగాలను స్మరించేందుకు హైదరాద్ లో ఒక మహాస్మృతి కేంద్రాన్ని, స్మృతివనాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం పలు డిజైన్లను పరిశీలించిన ముఖ్యమంత్రి కేసిఆర్ గారు, 24 గంటలపాటు వెలుగుతూ ఉండే మహా దీపకళిక స్థూపం నమూనాను ఖరారు చేశారు. 25 మంది ప్రఖ్యాత డిజైనర్లు, ఆర్టిస్టులు కలిసి ఈ డిజైన్ రూపొందించారు. ప్రపంచంలో అపూర్వమైన రీతిలో జ్వలించే మహా దీపకళిక రూపంలో ఈ అమరవీరుల స్థూపం ఉండేలా, స్మృతి కేంద్రాన్ని, ప్రమిద ఆకృతిలో డిజైన్ చేశారు. ఈ అపురూప స్మారకానికి రూ. 146 కోట్లకు పైగా ఖర్చయింది. తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని పూర్తిస్థాయిలో దుబాయ్ నుంచి 40 కంటెయినర్లతో తెప్పించిన స్టెయిన్‌లెస్ స్టీల్‌తో నిర్మించారు. సాధారణంగా ఆరు లేదా ఏడు అంతస్తుల భవనంతో ఇది సమానం. ఇక్కడికి వచ్చిన వారు కొంత సమయం గడిపేలా, తెలంగాణ ప్రాంత చరిత్ర, అమరవీరుల త్యాగాలు తెలుసుకునేలా ఒక మ్యూజియాన్ని కూడా ఏర్పాటు చేస్తారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జూన్ 22న సీఎం కేసీఆర్ గారు అమరవీరుల స్మారకాన్ని ఆవిష్కరించారు.

దేశంలోనే అతిపెద్దదైన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు:

సీఎం కేసీఆర్ అంబేద్కర్ ఆశయాలను విశ్వవ్యాప్తం చేయడంతో పాటు, ఆ ఆశయాల సాధనకు ప్రజాప్రతినిధులు, అధికార గణాన్ని ఉద్యుక్తులను చేసే

లక్ష్యంతో ప్రపంచంలోనే అతి పెద్దదైన 125 అడుగుల ఎత్తైన అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్పేందుకు నిర్ణయించారు. అంబేద్కర్ పేరుతో స్మృతివనాన్ని ఏర్పాటుచేయన్నుట్లు 14 ఏప్రిల్ 2016న నిర్వహించిన 125వ అండేద్కర్ జయంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు ప్రకటించి, దాని ప్రకారం 14 ఏప్రిల్ 2023 న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 125 అడుగుల మహా విగ్రహాన్ని రూ. 146.50 కోట్ల వ్యయంతో, 11.6 ఎకరాల విస్తీర్ణంలో ఈ విగ్రహాన్ని అంబేద్కర్ మనువడు, మాజీ లోక్‌సభ సభ్యులు ప్రకాష్ అంబేద్కర్‌తో కలిసి ముఖ్యమంత్రి కేసిఆర్ గారు ఆవిష్కరించారు.

తెలంగాణ సచివాలయానికి అంబేద్కర్ పేరు:

అన్ని రంగాల్లో దార్శనికతతో ముందుకుపోతూ, అనతికాలంలోనే దేశానికి ఆదర్శంగా నిలిచిన తెలంగాణ రాష్ట్రం, అంబేద్కర్ మహాశయుని పేరున రాష్ట్ర సెక్రటేరియట్‌కు పెట్టడం ద్వారా పాలనలో దేశానికి ప్రేరణగా నిలుస్తుందని సీఎం కేసిఆర్ గారు భావించారు. తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా ఈ సచివాలయాన్ని 26 నెలల రికార్డు సమయంలో, 28 ఎకరాల విస్తీర్ణంలో 2.5 ఎకరాలలో భవనాన్ని నిర్మించారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన నూతన సచివాలయానికి "డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం" గా సీఎం కేసీఆర్ పేరు పేట్టారు.

ఉద్యోగాల భర్తీ:

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర డిమాండ్‌లలో ప్రధానమైనది ఉద్యోగ నియామకాలు...ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అస్తిత్వంలోకి వచ్చిన తర్వాత కేసిఆర్ సారధ్యంలోకి తెలంగాణ ప్రభుత్వం ప్రస్తుత కాలమాన పరిస్థితులకు అనుగుణంగా పలు శాఖలను ప్రక్షాళన చేయడంతో పాటు ఖాళీలను వెలికితీసి భారి సంఖ్యలో ఉద్యోగాలను భర్తీ చేస్తున్నది. ఉద్యోగుల పై భారాన్ని తగ్గించడంతో పాటు, ప్రజావసరాలకు అనుగుణంగా సేవలను ప్రవేశపెడుతూ సంక్షేమ రాజ్య స్థాపనే లక్ష్యంగా కార్యచరణను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నది.

భారతదేశంలో ఏ రాష్ట్రంలో జరగని విధంగా ఇప్పటివరకు మొత్తం 2,24,142 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తి చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

దేశానికే ఆదర్శంగా నిలిచింది.

2014-2022 వరకు 8 ఏండ్లలో తెలంగాణ ప్రభుత్వం మొదటగా 1 లక్షా 33 వలే ఉద్యోగాల కల్పనతో చరిత్ర సృష్టించి, ప్రస్తుత వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న 91,142 ఉద్యోగాలను భర్తి చేయడానికి కసరత్తు ప్రారంభించింది.

సమీకృత భవనాలు:

నేరాలపై నిఘా సహా బహుళ ప్రయోజనాలను కాంక్షిస్తూ ప్రభుత్వం బంజారాహిల్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా రూ. 585 కోట్లతో సమీకృత కమాండ్ కంట్రోల్ సెంటన్‌ను నిర్మించింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలను దీనితో అను సంధానం చేసింది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఇది పని చేస్తున్నది. ప్రకృతి విపత్తులు, వర్షాల సందర్భంగా వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకొనేలా ఇందు సౌకర్యాలు కల్పించారు.

సమీకృత కలెక్టరేట్ల నిర్మాణం రాష్ట్రంలోని 33 జిల్లాల్లో రూ. 1,649.62 కోట్లతో ఇంటిగ్రేటేడ్ డిస్టిక్ట్ ఆఫీసెస్, కాంప్లెక్సెస్ నిర్మాణాన్ని చేపట్టింది. జిల్లాలలో పాలన మొత్తం ఒకే ప్రాంతంలో జరగాలనే ఉద్దేశంతో, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్నిజిల్లాలలో భవనాలు నిర్మిస్తున్నది. దీనిలో కొన్ని జిల్లాలలో పూర్తి కాగా మరి కొన్ని నిర్మాణ దశలో ఉన్నవి.

విశ్వనగర దృశ్యం:

దేశంలో ఐదో పెద్ద నగరం, నాలుగు జిల్లాల పరిధి, ఏడు పార్లమెంట్ స్థానాలు, 25 అసెంబ్లీ నియోజకవర్గాలు, కోటీకిపైగా జనాభా ఉన్న మహానగరాన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తూ హైదబాద్‌ను దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టింది. మహానగరంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం మెట్రో నిర్మాణం, ఫ్లైఓవర్ ల నిర్మాణం, రింగ్‌రోడ్డులు ఇలా ఎన్నో నూతన నిర్మాణాలు చేసి మహానగర ప్రజలకు సౌకర్యాలు కల్పించింది.

మాదాపూర్ కేబుల్ బ్రిడ్జి ఇనార్బిట్ మాల్ సమీపంలో మాదాపూర్ వద్ద నిర్మించిన దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి ప్రపంచంలోనే అతిపొడడైన 283 మీటర్ల సింగిల్ స్పాన్ కలిగిన ఎక్స్‌ట్రా డోస్ట్ కేబుల్ స్టేడ్ బ్రిడ్జిని నిర్మించి హైదాబాద్‌లో తొలి వేలాడే వంతెనగా నిలిచింది.

తెలంగాణ ఆచరిస్తున్నది..దేశం అనుసరిస్తుంది..

తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న సంక్షేమ పథకాలను దేశం అనుసరిస్తు తెలంగాణలో ఆచరిస్తున్న పథకాలను దేశం మొత్తం అవలంభించే విధంగా మన ఆరోగ్య శ్రీ కార్యక్రమాన్ని ఆయుష్మాన్ భారత్, మిషన్ భగీరథ కార్యక్రమాన్ని "హర్ ఘర్ నల్ క జల్" మరియు రైతు బంధు పథకాన్ని పి.ఎం.కిసాన్, మిషన్ కాకతీయ ను అమృత్ సరోవర్ ఇలా మన పథకాలను దేశం అనుసరించే విధంగా అతి తక్కువ కాలంలోనే తెలంగాణ ఎదగడం మన అందరికి ఎంతో గర్వకారణం..

రాష్ట్ర వ్యయం విపరీతంగా పెరిగినప్పటికి, ఆర్థిక క్రమశిక్షణను ఫణంగా పెట్టి దాన్ని అందుకోలేదు. రాష్ట్రం ఎప్పుడూ ఖచ్చితమైన ఆర్థిక క్రమశిక్షణను పాటించింది. ఇది అతి తక్కువ రుణ–జిఎస్‌డిపి దామాషా అంటే 28.1 శాతం, దేశంలోనే తక్కువ దామాషాలో ఒకటిగా ప్రతిబింబించింది. కేంద్ర ప్రభుత్వం ఉదాసీన వైఖరీ ఉన్నప్పటికీ, మరింత వృద్ధికి కారణమైన రంగాలలో తెలివిగా పెట్టుబడులు పెట్టడం ద్వారా తెలంగాణ ఆర్థిక పరిస్థితిని నిలబెట్టుకోగలిగిందని, ఇది బహుశా ప్రభుత్వం సాధించిన అత్యంత అద్భుతమైన విజయాల్లో ఒకటి.

అసాధారణమైన ఆర్థిక వృద్ధిని కొనసాగించేందుకు, తెలంగాణ ప్రభుత్వం అనేక నిర్మాణాత్మక సంస్కరణలను ప్రవేశపెట్టింది. వీటిలో విధాన రూపకల్పన స్వరూపాన్ని పటిష్టపరచడం, సుపరిపాలనను వికేంద్రీకరించడం వంటి చర్యలు చేరి వున్నాయి. రాష్ట్రం చేపట్టిన సంస్కరణా చర్యలు దేశంలోనే ఉత్తమ విధానాలుగా ఏర్పడి రాష్ట్రాన్ని జాతీయ ర్యాంకుల్లో ఉన్నత స్థాయికి తీసుకెళ్లాయి. 2016 సంవత్సరం నుండి ఈజ్ ఆఫ్ బిజినెస్ ర్యాంకింగ్‌లో ముందటి మూడు రాష్ట్రాల జాబితాలో చోటు సాధించింది. 2021 ఎగుమతుల కోసం సంసిద్ధత క్రింద "బిజినెస్ ఎన్విరాన్మెంట్" సూచికపై సాధ్యమైన గరిష్ట స్కోర్‌ను సాధించింది. ప్రధాన రాష్ట్రాలలో 2021, ఇండియా ఇన్నోవేషన్ సూచికలో 2వ స్థానం పొందింది. కేంద్ర ప్రభుత్వం ద్వారా పటిష్టమైన స్టార్టప్ ఎకోసిస్టంను అభివృద్ధి చేయడంలో అగ్రగామిగా ఎంపికయ్యింది.

రాష్ట్రంలో అవలంభించిన అభివృద్ధి సమతుల్య విధానం సరఫరా వైపుతో పాటు డిమాండ్ వైపు లక్ష్యంగా ఏర్పరచుకోవడం ఫలితంగా ప్రతి ఒక్కరు వీక్షించేలా స్పష్టమైన ప్రగతి చక్రానికి దారితీసింది. తద్వారా జాతీయ మరియు ప్రపంచ స్థాయిలో తెలంగాణ ఒక అద్భుతమైన విజయం సాధించింది.

దేశంలోనే నూతనంగా ఏర్పడిన రాష్ట్రం తన సొంత విధానమైన "తెలంగాణ మోడల్" ను అనుసరిస్తూ అతితక్కువ సమయంలో అభివృద్ధిలో ప్రధాన మైలురాళ్ళను సాధించింది. రాష్ట్రం ఏర్పడిన ప్రారంభ సంవత్సరంలో విద్యుత్, సాగునీటి ప్రాజెక్టులలో ప్రభుత్వ సామాజిక ఆధారిత మూలధన పెట్టుబడి విత్తనాల ఫలసాయాన్ని అధిక వ్యవసాయ ఉత్పాదకత, సమర్ధవంతమైన ఆర్థిక కార్యకలాపాల రూపంలో పొందుతున్నది. పారిశ్రామిక అనుకూల విధానాల అమలు ద్వారా ఆర్థిక చైతన్యం మరింత పెరుగుతుంది. ముక్కోణపు (పీస్ మీల్) సంస్కరణపై ఆధారపడటం కంటే సమగ్ర అభివృద్ధి విధానాన్ని అనుసరించడం ద్వారా సమానంగా పంపిణీ చేయబడే వృద్ధిని సాధించి, పౌరుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి తోడ్పడింది.

ప్రస్తుతం రాబోయే 10 సంవత్సరాలలో ఆర్థిక వ్యవస్థ పరిమాణాన్ని మూడు రెట్లు పెంచడంపై రాష్ట్రం దృష్టి సారించింది. ఇది ఒక గొప్ప లక్ష్యం అయితే ఈ లక్ష్యాన్ని సాధించడానికి తెలంగాణ ముందుకు సాగుతుంది.

– డా॥ బండా ప్రకాశ్
ఎం.ఏ. పిహెచ్.డి
డిప్యూటీ చైర్మన్,
తెలంగాణ రాష్ట్ర శాసనమండలి
రాజ్యసభ మాజీ సభ్యులు, తెలంగాణ రాష్ట్రం.



BIODATA

Dr. BANDA PRAKASH

Deputy Chairman
Telangana State Legislative Council

Father Name	:	Sri Satyanarayana
Mother Name	:	Smt. Shakuntala
Date and Place of Birth	:	18-02-1954
Spouse Name	:	Smt. Banda Anitha Prakash
No of Children	:	1 daughter
Qualifications	:	M.A., Ph.D.
Profession	:	Teacher
Special Interests	:	Cultural Activities, Literacy and Scientific Achievement

Legislature Experience :

1. 03.04.2018 - 04.12.2021, Member Rajya Sabha
2. 22.11.2021,Member, Telangana Legislative Council

Positions Held

1. 1981 - 1986, Municipal Councilor, Warangal Municipal Corporation
2. 1981 - 1984, Vice - Chairman,Warangal Municipal Corporation
3. 1982 - 1983, Member, Kakatiya Urban Development Authority
4. 1984- 1985, Member, Kakatiya Urban Development Authority
5. 12.02.2023, Deputy Chairman, Telangana Legislative Council

Countries Visited	:	China, Japan, Kuwait, United Arab Emirates
Permanent Address	:	H.No. 1-9-1233/3, Sahakaranagar, Nandi Hills, Hunter Road, Subedari, Hanamkonda District
Phone No	:	9849058778; 9013181182
Email Address	:	bandamprs@gmail.com

Dr. B.R. AMBEDKAR OPEN UNIVERSITY

డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

